SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

వేంకటపతి, శేషము

సుజ్ఞానోదయము, అను, తారాశశాంక విజయనాటకము

మచిలీపట్టణము, 1910

Record no. 547

Vēṅkaṭapati, Śēṣamu

Sujñānōdayamu, anu, Tārāśaśāṅka vijayanāṭakamu

Macilīpaṭṭaṇamu, 1910

Record no. 547

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

వేంకటపతి, శేషము.

సుజ్ఞానోదయము, అను, తారాశశాంక విజయనాటకము / పూర్వకవి శేషము వేంకటపతిచే వ్రాయబడిన ప్రబంధమునందలి పద్యములతో నాటకరూపముగా రచియింపబడియె.- మచిలీపట్టణము : నందూరి రామలింగయ్య, 1910.

78 p. ;19 cm.

Record no. 547

Vēṅkaṭapati, Śēṣamu.

Sujñānōdayamu, anu, Tārāśaśāṅka vijayanāṭakamu / pūrvakavi Śēṣamu Vēṅkaṭapaticē vrāyabaḍina prabandhamunandali padyamulatō nāṭakarūpamugā raciyimpabaḍiye.- Macilīpaṭṭaṇamu : Nandūri Rāmaliṅgayya, 1910.

78 p. ;19 cm.

Record no. 547

35 mm microfilm
Image placement: IA IIA IB IIB **Date filming began:**

సారస్వత నికేతనము

వేటపాలెం

పుస్తకము పేరు శ్రీ శారదాశంకర పాదుక విజయము

గ్రంధకర్త శేషము వెంకటపతి

పుస్తకము సంఖ్య [illegible] వర్గసంఖ్య ....

పౌరాణికం

4/31

[illegible] 211

[illegible]

9770

9770

గ్రంథసంఖ్య 9790 894-8121

[illegible]

[illegible]

[illegible]

19-380

SANGEETA SUJNANODAYAM.

(A Drama in Six Acts.)

Kamala Kutir,

MASULIPATAM.

1910.

SETU PRESS, MASULIPATAM.

వృశ్చికారి.

ఎరుపు, తెలుపు, నలుపు, తేళ్లు, మండ్రగబ్బలు, ౘరుపు, పచ్చ, నల్ల మనుష్యుల కుట్టుటవలనను, ఆయాదేశాలను తిథి, వార, నక్షత్రపక్షముల వలనగలుగు భేదములను ఏదోఒక గ్రంథమునందలి ఒకే యోగము ప్రకారము తయారుచేసిన మందు మాన్పలేదు. కాని అనేక గ్రంథములప్రకారము (తెలుగు, ఇంగ్లీషు, యునాని) వైద్యములయందు, చెప్పిన యనేక తేలు విషహారములయిన వివిధ వస్తు సంపుటిచే తయారయినమందు. ఏ తేడాలుగల బాధనయినను పోగొట్టిదీరును. వృశ్చికారి అట్లు తయారుచేయబడిన మందుగావున తప్పక గుణమిచ్చుచున్నది. మంచిడబ్బీలలో బనాయించుచున్నాము. రోజురోజు అమ్మకము వృద్ధియగుచున్నది.

ఇంకా పరీక్షఖరీదుకే యనగా రు 1-0-0 ఖరీదు డబ్బీ దీని గుణము ఆంధ్రజనులందరికి తెలియుటకొరకు రు 0-8-0. వి. పి. గా రు 0-13-0లు.

"తాముపంపిన తేలుమందు చాలా బాగా పనిచేసినది. ఒక్కకేసుకూడా తప్పకుండ మాన్పినది. చాలా జయప్రదమయిన మందని, నొక్కి చెప్పుచున్నాము. తక్షణం అరడజను బుడ్లు వి. పి. గా పంపకోరుచున్నాను." రాజా సింహాద్రిఅప్పారావు జమీదారుగారు నూజవీడు.,

తామరమందు.

1 కి రు 0-8-0 లు వి. పి. 0-13-0

ఇదివరకు మీరువ్రాసిన తామరమందుల వల్ల మీకు విసుగు పుట్టియుండవచ్చును. ఇందు నిరపాయమైన వస్తువులతో చక్కనిపంటవండి, నూతనముగా తయారుచేసి ఓషధుల చేర్చినాము. దీనివలన సమస్తమయిన చర్మరోగములు, తామర, గేదెతామర, ఏనుగతామర, రక్తతామర, మొల గజ్జి, మొదలగు తీటలు తిమ్మెరలును, ప్రారంభదశయందలి కుష్ఠుకూడాబోవును. ఇదియన్ని చర్మవ్యాధులకు శత్రువుగా నెంచబడును.

నారోజీ & కంపెనీ,

మచిలీపట్టణము.

సంగీత

సుజ్ఞానోదయము

(అను)

తారాశశాంకవిజయనాటకము.

పూర్వకవి

శేషము వేంకటపతిచే వ్రాయబడిన

ప్రబంధమునందలి పద్యములతో

నాటకరూపకముగా

రచియింపబడియె.

Presented to Vani Niketanam

Acc. No.

మచిలీపట్టణము

27.12.31.

సేతు ముద్రాక్షరశాలయందు

సేతు మాధవరావుచే

ముద్రింపబడి

నందూరి రామలింగయ్యచే ప్రచురింపబడియె.

1910.

[కాపీరైట్] వెల 8 అణాలు. [రిజిస్టర్డు.

సంగీత

సుజ్ఞానోదయము

(అను)

తారాశశాంకవిజయనాటకము.

పూర్వకవి

శేషము వేంకటపతిచే వ్రాయబడిన

ప్రబంధమునందలి పద్యములతో

నాటకరూపకముగా

రచియింపబడియె.

Presented to Vani Niketanam

Acc. No.

మచిలీపట్టణము

27.12.31.

సేతు ముద్రాక్షరశాలయందు

సేతు మాధవరావుచే

ముద్రింపబడి

నందూరి రామలింగయ్యచే బ్రచురింపబడియె.

1910.

[కాపీరైట్] వెల 8 అణాలు. [రిజిస్టరుడు.

9790

పీఠిక

భాషాభిమానులారా: 9790

ఈగ్రంథమునకు పీఠికవ్రాయుట యనవసరమైనను యాచారమును విడుచుటధర్మముగాదనియెంచి, రెండుమూడుమాటలతోనే, నేనుని ప్రక్రమించినాటకపాత్రలచేతనే, నేనేయభిప్రాయముతో యీగ్రంథమునిట్లుమార్చినదియు, చెప్పించెదను. ప్రబంధములను జదువుటకు మనవారు, ప్రస్తుతకాలమందలవాటు పడకయుండుటవలన, కేవల పద్యములతోనే కూడియుండు, ప్రబంధములను మధ్యమధ్య వచనభాగములనుజేర్చికధను,కవిత్వమును,విసుగులేకుండజదువునట్లు, జేయుట మంచిదని నేనెంచి, దీనిని నాటకముగాయిట్లుమార్చితిని. ఆడదలచిన వారికిమధ్యమధ్య పాడుకొనుటకు కొన్నిపదములనుగూడ చివరజేర్చితిని. అందుగూడ నాకష్ట మావంతయునులేదు. బాల్యచాపల్యముచే, చేసిన యీనాటకముయొక్క రుచి భోక్తలవలన వినినపిదప యింకను, "బిల్హణీయము, ప్రభావతీప్రద్యుమ్నము, రంగరాయచరిత్ర," మున్నగునవి నాటకములుగా మార్చెదను. నాచేతయందుండు లోపములను పాటింపక, గుణములను మాత్రమే పాటింతురుగాక, యనిచదువరులను ప్రార్థించుచున్నాను.

గ్రంథకర్త

Memoranda for 28th [illegible] Rajahmundry [illegible]
T. A bile from White & yellow.
[illegible] 505 am.
Railway guides.

FOR COPIES APPLY TO:--

KAMALA KUTIR

MASULIPATAM.

ఈగ్రంథమును వలయువారు

కమలకుటీరము

మచిలీపట్టణము.

అని వ్రాసికొనవలయును-

తారాచంద్రులు.

సుజ్ఞానోదయము.

నాంది

శా॥ శ్రీ విజ్ఞానపు గుబ్బచన్నులవయా రేగంబు రాగుప్ప ము
క్తావల్లుల్ ఘటియించెదేమి శశికిన్ దారాప్రియుక్తంబనే
భావంబోయని పల్కు కల్మి చెలిసంభావించు కాశీపురీ
దేవుండీవుత యీసభాసదులకున్ దీర్ఘాయురారోగ్యముల్॥

(నాంద్యంతరమున సూత్రధారుడు)

అతి విస్తరమేల? ఆహా! ప్రజల మౌఢ్యము! నిజానిజములు గుర్తెరుంగక విద్యావిహీనులుగను, యందువలన జ్ఞానహీనులుగను, యుండి యంధులయి యున్నారు. జ్ఞాననేత్రము లేనికారణమున వీరు మన పూర్వకవుల ప్రబంధరాజముల యందలి నిజమైన యర్థమును గ్రహించలేక పోయిరనుట నిర్వివాదాంశము. అయినను తలపెట్టిన

పని మానసేల? సభాసదుల యాజ్ఞచొప్పున నాటకారంభముఁ గావింప మత్ప్రియసఖి సహాయమును గోరెద- (తెరవంక జూచి) ఓసీ! నీశృంగారము తరువాత చేసికొనవచ్చు నొకసారి యిటురమ్ము.

నటి— (ప్రవేశించి నమస్కరించి) నాథా! నన్నుబిలుచుటకు కారణం బేమి?

సూత్ర— పనికిమాలినదానా! ఈ రోజున నాటక ప్రయత్నము మరచి పోతివా యేమి?

నటి— లేదు. లేదు. ఆడవలసిన నాటకమేదో చెప్పలేదు గద. నేజేయు ప్రయత్నమంతయు ముగిసినది. పాత్రలవిషయము మాత్రమున్న సిష్టము.

సూత్ర— జ్ఞానబోధాప్రధానమగు తారాశశాంక విజయ కథ ననుసరించి కొద్దిమార్పులతో వ్రాయబడిన "సుజ్ఞానోదయ" మను నాటకమే నేటిదినము ప్రదర్శింపుమని గదా సభాసదుల యాజ్ఞ.

నటి— (ఆశ్చర్యముతో) తారాశశాంక విజయము శృంగార రసప్రధానము గాని, జ్ఞానబోధప్రధానమెట్లగును? పొరపాటుఁబడి యుంటిరా యేమి?

సూత్ర— (నవ్వి) అవును. అంధుల్లమైన మనకు మనపూర్వుల యూహాల పరికించు తెలివితేట లెక్కడినుండి వచ్చును?

నటి— ఏమి? అట్లంటిరి?

సూత్ర— సుబోధక మగునట్లును ష్రితవారును చదువుటకు విసుగు లేకుం

డుటకును క్లిష్టముగా కనుపించు జ్ఞానవిషయమైన యీగాథను శృంగారరస భూయిష్టమైన యొకకథగా కవి దీనిని కల్పించినాడు; గాని వేదాంతార్థము దీనికి వేరుగా గలదు సుమీ!

నటి— అట్టి వేదాంతమువలన కలుగు లాభముకన్న నీతిబాహ్యమగు నీ కథ కల్పించుట వలన చెడుగెక్కుడగునేమో?

సూత్ర— అది కేవలము పొరపాటు. గులాబి చెట్టునకు ముండ్లు కలవని పుష్పములు కోయుట మానితిమా? తారాశశాంకవిజయమునందు నీతిబాహ్యమయిన పదప్రయోగము కలదని యందలి నిజమును విడువ వచ్చునా? అదిగాక యందు దుర్నీతిగలదని యనుకొనుటఁ గూడ మిక్కిలి పొరపాటనియే నాయభిప్రాయము. మన పూర్వులు వారనుకొను కొన్నికారణముల ననుసరించి కొన్ని కట్టుబాట్లను, ఆచారములను, పురాణగాథలను, త్రిప్పితిప్పి నమ్మటకువీలు లేనట్లు యున్నసంగతిని, వేరొకవిధముగా మరుగుపరచి చెప్పిరి. అట్లు చెప్పుటలో వారికిగల సదభిప్రాయముగాని, చెప్పుటకుగల కారణములు గాని, మనకు తెలియక పోవచ్చును.

నటి— ప్రస్తుతము కథయందలి వేదాంతార్థ మేమయియుండును?

సూత్ర—అది చెప్పెదవినుము. బృహస్పతియనగా శాస్త్రజ్ఞానము. చంద్రుడనగా యనుభవ జ్ఞానము. తారయే మనస్సు. శాస్త్రజ్ఞానమను బృహస్పతి మనస్సనెడి తారను పెండ్లియాడెను. శాస్త్రజ్ఞానమునకు, కుమార శిష్య తుల్యుండగు చంద్రుడు, తారనుయింపొనర్చెను. నిజముగా యనుభవజ్ఞానమేకదా మనస్సునకానందము గొల్పునది. అట్టి యనుభవ జ్ఞానంబునకే యన్నగా చంద్రునకే జ్యోతి

ష్మండలమున ముఖ్యగ్రహముగా నెన్నబడు బుధుడు అనగా సుజ్ఞానవంతుడగు సుపుత్రుడు మనస్సనే తారవలన జన్మించెను. ఇదియే సుజ్ఞానోదయము. అనుభవజ్ఞానమువలననే గద మనస్సునకు నిజమైన జ్ఞానము గల్గుట. ఇందు వేదాంత సంబంధమయిన యీ పై సంగతిని వర్ణించినచో దానిని మూకొనువారెవరు. ఆసంగతి సుబోధకమగుటకే యీ శృంగారపూరితమగు కధ కల్పింపవలసి వచ్చినది. ఇప్పు డేమనియెదవు?

నటి— నిజముగా యీ సంగతులు ప్రతివారును ప్రస్తుత కాలములో నన్వయించు కొనరు.

సూత్ర— ఏమి నీవెర్రి! ప్రస్తుతకాలమునందు మాత్రము యిందు తీసుకొన దగిన నీతిలేదా!

నటి— అది ఏమయి యుండును?

సూత్ర— వృద్ధపురుషునకు యౌవనస్త్రీని కట్టిబెట్టుటవలన, యిట్టి చెడుగులు కలుగునని యీకధను బట్టి, బహిరంగార్ధమయినను తీసికొన వచ్చును.

నటి—మీరు చెప్పినదంతయు నిజమేగాని కధయందు కొన్నికొన్నిచోట్ల శృంగారము మితిమీరి యున్నదని నాతాత్పర్యము.

సూత్ర— అందభిప్రాయ భేదము లనేకములు గలవు. అదిగాక దొకరు చేసినపనియందు దోషముల కనుగొనుట సులభము గదా? అయినను సాధ్యమైనంతవరకట్టి విషయములిందు తొలగించి వీలగునట్లు యీ ప్రబంధమునందలికధ నొక యౌవన వయస్కుడు మార్చి

కనకతుల్యమగు నీ కవిత్వమును దృశ్యరూపకమయిన కంకణముగా చేసినాడు.

నటి— ఇట్లు మార్చుటలో యాతని యుద్దేశ్యమేమి? యాతని నామధేయమేమి?

సూత్ర—ఒక యౌవన వయస్కుడన్న చాలదా? యీత డిదివరకు పేరులేనివాడు. అదిగాక యీతనిపని ప్రబంధమును రూపకముగా మార్చుటయే. తక్కిన విషయమంతయు ప్రబంధకర్తయగు శేషము వెంకటపతిదేగావున యాతని కీర్తి నీత డపహరింప గోరడు.

నటి— ఇదివర కనేకనాటకములుండగా, తారా శశాంకమే యిద్దరు ముగ్గురు వ్రాసియుండగా, ఇట్లు మార్పుచేయుటలో యీతని యుద్దేశ్య మేమి?

సూత్ర— మనవారికి, యలవాటు పడిన పూర్వ ప్రబంధముల నింకను, యందలిపూర్వకవులు వృత్తములతోనే, ప్రస్తుతకాలానుసరణముగ నాటకములుగా మార్చి వ్రాయనీతని యుద్దేశ్యమయినట్లు, గ్రంథాదిని వ్రాసియున్నాడు. ఇదివరకు ప్రచురింపబడిన తారాశశాంకవిజయనాటకములయం దట్లుచేసియుండక, తమతమస్వంత పద్యములను వ్రాసి ప్రచురించి యున్నారు.

నటి— అట్లుచేయుట వలన యాగ్రంధకర్త లీతని కన్న సమర్థులయి యుండనోపు.

సూత్ర— ఎవ్వరెన్నివిధముల ప్రస్తుతకాలమందు వృత్తములను వ్రాయుచుండినను, యాయా యందము లిదివరకే పూర్వకవులనేక విధముల

ప్రకాశింప జేసి యుంటచే, పూర్వకవులవంటి యింపులనింపు కవిత్వము నీకాలమున రచించుట దుర్లభము. అదిగాక నాటకకౌశలము మన ప్రస్తుత నాటకకర్తకు బహుస్వల్పము. అందులోయిది ప్రథమము. అదిగాక శేషము వేంకటపతి కన్న యెక్కుడురసవంతమైన వృత్తములను తానుచేయ నసమర్థుండని యెరిగియే యందులకు ప్రయత్నించలేదు.

నటి— కాని—

సూత్రి— ఓసి! కాలవిలంబన మగుచున్నదిసుమీ! మరచి మనము వేదాంత గోష్టిని బోవుచుంటిమి. త్వరలోపోయి పాత్రల సిద్ధపరుపవలయును.

నటి— చిత్తము. కాని జ్ఞానకథను బోధించిన యీరంగమును శృంగార రంగముగా మార్చుటకు ముందు యవశ్యాచారమగు ఋతువర్ణనము చేయకపోవుట యనుచితముగాదా?

సూత్ర— ఉచితానుచితములు విచారించుట స్త్రీలకు తెలియునా! నీపాట వినుపించవలెనని నీయుడాహుడి! సుధాకర పాత్రగా నేనుండి ముందు కథాసందర్భమున నీవు చేయవలసిన ఋతువర్ణనను నేను చేసెదనులే. ఋతువర్ణనయందు నీకు గలప్రజ్ఞనే నేనుగురుస్థానముగా నెంచి నీయొద్ద పాఠములు నేర్చుకొనెదనులే.

(నిష్క్రమణ)

ఇది ప్రస్తావన

సుజ్ఞానోదయము.

ప్రథమాంకము.

1. రంగము బృహస్పతి గృహమునందలిచావడి.

(బృహస్పతి పాఠములుచెప్పుచు, చంద్రుడు, జయంతుడు ప్రవేశము)

బృహ— జయంతా! వల్లెవేయుము చూచెదవేమి!

జయం— యయావంవేదా- వేదా- వేఏఏదా- యయావం- దావే! దావే!

బృహ— ఆఁ! ఆఁ! అదేమిటోయి యట్లు మొదలు పెట్టితివి.

జయం— జట, ఘన చెప్పుచున్నానండి.

చంద్రు— (నవ్వుచున్నాఁడు)

బృహ— సుధాకరా! నీవెప్పుడైన యిట్లు వేదమునభ్యసించితివా? వీడుపరమ శుంఠవలెగనబడుచున్నాడు. ఇంతశుద్ధమొద్దులకు చదువు చెప్పుట యెట్లు?

జయం— మీగురువుగారు మీకు చెప్పినట్లే!

చంద్రు— (పకాలున నవ్వుచున్నాడు)

బృహ— ఓరీమూర్ఖా! నేనునీవలెయిట్లు మొద్దుగనుంటిననియా నీయభిప్రాయము.

జయం— ఇప్పుడుంటిరని కాదు. మావలె మీరుశిష్యులుగా నున్నప్పుడు.

బృహ— గురుదూషణ మొదలు పెట్టిన వీనికి చదువెట్లు వచ్చును?

(తెరలో)

సుధాకరు నొకసారిలోపలికి బంపుడు. పెరటిలో దూడపరుగులెత్తుచున్నది.

చంద్రు— (లోపలికి బోవును)

బృహ— జయంతా! నీకింత గురునిర్లక్ష్యము కూడదుసుమా! సుధాకరుడెంతలోపాఠములను నప్పచెప్పునో చూచితివా! నీవలెవాడుయెల్లప్పుడును వల్లెవేయడుచూడు! వానికివిద్యసంపూర్ణముగ వచ్చినది. నీకింతశ్లేషార్థముగా మాట్లాడుట తప్పమరేమియు రాదు.

జయం— నేను—

బృహ— చెప్పున దంతయు వినుము. మేము నీవలె శిష్యులుగానున్నప్పుడు గురుదూషణ చేయుచు, పాఠములు చదువకయుండెడి వారము కాము.

జయం— నేను మిమ్మును దూషించితినా?

చంద్రు— (ప్రవేశించును)

బృహ— దూడను కట్టివచ్చితివా?

చంద్రు— చిత్తము. కట్టివచ్చితిని.

బృహ— జయంతా! నీవుపాఠములను జాగ్రత్తగా వల్లెవేయుచుండుము. మేమగ్నిహోత్రములజేయ బోయెదము.

(అందరు నిష్క్రమించుచున్నారు)

2 రంగము: ఉద్యానవనము.

(ప్రవేశము. నవమాలిక పద్మావతి యను యిద్దరుచెలికత్తెలు.)

నవ— నిజమే! చంద్రుడు విద్యలయందేగాదు. రూపమునందు మాత్రము సామాన్యుడా!

ఉ॥ చక్కనిపోకబోది నగజాలు గళంబును గేలనొక్కినన్
జిక్కనిపాలుగారు నునుచెక్కులు సంపెగమొగ్గ యందమున్
ద్రొక్కుడు చారునాసికయు తోరపుడాల్వెలి దమ్మి రేకులన్
మిక్కిలిగెల్చుకన్నులును మించునొయారములింపునించగన్ ॥

మరియు

క. పరువంపుప్రాయముననా
సరసుని నెన్నడుము మిగుల సన్నంబయ్యెన్

మరునిమారు లెసగ నిచ్చలు
తరుణులు జూడంగ దృష్టి తాఁకినరీతిన్ ॥

పద్మా— చెలీ! నీవుచెప్పిన దెంతయు నిజము. వానికెంత నీటు వచ్చిన దనుకొన్నావు!

సీ॥ పలుమారు ముగ్ధభాషలు పల్కుటలుమాని
యపరిజాణతనంబు • లాడఁదొడఁగె
సతతంబు వేదశా • స్త్ర ప్రసంగముమాని
శయ్యాలోకొక్కసారి • చదువసాగె
సహజంబుగా వధూ • జనుల జూచుటమాని
సొలపున నోరగా • జూడఁగలిగె॥
వేడ్కబాలురతోడ • విహరించుటలు మాని
సరసులతోఁ జెల్మి • సలుపఁ బూనె

వటువు జిగిమోవి మెరయ న • వ్వుట లెరింగె
వింతవింతగ సైఁసేయు • వితముఁ దెలిసె
మొలకమీసలువడిగొల్పు • మురువు నేర్చె
రసికతానంద శృంగార • రసము నేర్చె॥

నవ— ఓసి నీవెఱ్ఱిగాల! సహజసౌందర్యముగల పురుషులు నీటు తెచ్చి పెట్టుకొనవలెనా? అదియునుంగాక

ఉ. హాటకగర్భవంశన మృతాంశుడు నుజ్జ్వలమూర్తియౌ జగ
న్నాటకసూత్రధారకు మనం బలరంగ మెలంగినట్టి య
మ్మేటికళా నిధిత్వమున మించినవాడెలజవ్వనంబు స
య్యాటలు మీరుచోఁగువలయాత్ములకిం పొనరించు టబ్రమే॥

పద్మా— అటులచెప్పము. (రహస్యముగా) నేనొకమాట చెప్పెదనుగాని యిదిపరమగోప్యముగా నుంచవలయునుసుమీ. చంద్రుడును తార—

నవ— ఆఁ! నీవు చెప్పఁబోవున దేదియో నాకు దెలియును. ఈవిషయములో నీకీయాశ్చర్యమేల? అదియంతయు మన్మథ విలాసముసుమా! కానియెడల వేల్పుటొజ్జభార్యయగు తారయేడ? యిట్టి దుశ్చింతయేడ? నిజముగా యామె చంద్రునియందు మనసు తగిలి యున్నది. అది నాకు బాగా తెలియును. దీనికినావద్ద రహస్యమేల?

సీ॥ జిలుఁగువల్వదల్చి • చెంగావి ధరియించి
యదిబాగొయిదిబాగొ • యనుచు నడుగు
రైకసడల్చియా • రజపుఁబైట ఘటించి
యదిమేలొ యిదిమేలొ • యనుచు నడుగు
జడవిచ్చి వింతగా • జారుకొప్పమరించి
యదినీటొ యిదినీటొ • యనుచు నడుగు
హెచ్చుముక్కరదీసి • పచ్చతళ్కుధరించి
యదిలెస్సొయిదిలెస్సొ • యనుచు నడుగు

కమ్మకస్తురితిలకమ్ము • జిమ్మిసమ్మ
దమ్ముగ గ్రమ్మఁగ జిగికుంద • నమ్ముదళుకు
తిలకమలికమ్ము ననుజిగి • దొలఁకబూని
యందొయిందునొ యందమం • చడుగువాని॥

నవ— ఇదిమాత్రమెగాదు, ఒక్కొక్కప్పుడు

కం॥ అద్దముగానము తిలకము
దిద్దరసుదుట నన, నతడుదిద్దుచునుండన్

ముద్దిడ వాతెరయొగ్గును
ముద్దియ యతఁడూరకున్న మోడిగఁజూచున్ ॥

పద్మా—అవును.

నవ— మరియొకటి.

ఉ॥ ఒక్కొకవేళ నాసరసుఁడొంటిగనింటను నిద్రవోవఁగా
సక్కలకంతి తన్మరసమంటఁగ గెంటని ప్రేమవాని ను
జ్జెక్కులుముద్దువెట్టుకొనుఁ

పద్మా—ఇంతతో యూరకుండునా!

నిద్దురలేచినయంత నింతనే
చెక్కడబోయితీగురుతుఁలేడవి యద్దముఁజూచికొమ్మనున్ ॥

నవ— చంద్రునికి మాత్రమామెపై వలపులేదందువా?

పద్మా—అబ్బో! చంద్రుడుమాత్రము లేనట్లుకనబడునా? తానునుయర్ధాంగీకార భావముతో నుండును. ఎరిగీయెరుగనట్లాతడు నటించునేగాని, యతడు మాత్రముసామాన్యుడా! సకలము నేర్చిన చతురుడుగాడా!

నవ— కానిమనము మనసఖియందు వృథానిందమోపుచుంటిమేమోయని నాకు సందేహముగానున్నది.

పద్మా—వృథానిందమోపుట కేమున్నదే? మనసందేహము నిజమయినను యిందుతారను నిందించవలసిన పనిలేదు.

నవ— ఏమి యట్లనుచుంటివి. స్త్రీలకు పాతివ్రత్యమేగదా భూషణము.

పద్మా— అదిచెప్పుట సులభమేగాని యాచరించుట కష్టసాధ్యముగద!

ఏమంటివేని స్త్రీకితగిన యౌవన పురుషునిజూచి వివాహముచేయక యే చివుకుబండనో, యే ముసలి మొద్దునో, కట్టిపెట్టి పాతివ్రత్యమున నుండుమనిచెప్పుటకును, పురుషులకు వారికంటె యౌవనస్త్రీని పెండ్లాడినను, యేకపత్నీవ్రతస్థులుగా నుండవలెనను ప్రతిబంధకము కలుగజేయకపోవుటచేతను నీతిశాస్త్రకారునిబుద్ధి జడత్వమునే చూపునుగాని ప్రపంచకమున స్త్రీలీ నియమమును వాడుకయందుంచుట బహు కష్టసాధ్యము.

నవ— పురుషుడేకపత్నీవ్రతస్థుడుగా నుండవలెనని ప్రతిబంధకము లేదని ధర్మములను నిందించుచున్నావు. నీతిశాస్త్రములయందా నియమము లేదనియా నీయూహ?

పద్మా— కాదుకాదు. నీతిశాస్త్రమందుండ కేమి? ఉండినలాభమేమి? పురుషులట్లు నడచుచున్నారా?

నవ— పురుషులు నడచుటలేదుగావున స్త్రీలుగూడ దురాచారపరులయి యుండవలెననియా నీ యభిప్రాయము.

పద్మా—ఇంతగానున్నవి నీ తెలివితేటలు! నీతిశాస్త్రమందుండిన యుండుగాక! నీతిశాస్త్రకారులయినపురుషులే తమనీతులకువ్యతిరేకముగా నడచినచో యబలలును విద్యావిహీనులును యగు స్త్రీలట్లుండుట కష్టసాధ్యమని నావాదన.

నవ—నాగరికతయు విద్యయు హెచ్చినకొలది దుర్భాగ్గము హెచ్చిపరలోకచింత తగ్గనే. ఇప్పుడీ నీతిశాస్త్రముల తర్కమునకేమిగాని చంద్రుడు బహు చక్కనివాడుసుమా!

పద్మా— (నవ్వుచు) ఏమే! నీతియంతయు నీట గలుపుచుంటివి.

నవ— నన్నేగతాళి జేయుదువుగాని నీవుమాత్రముచంద్రుడుచక్కనివాడని చెప్పవాయేమి? అటుగాక యాతనిచక్కనివాడని చెప్పకొనుటలో దోషమేమిగలదే?

పద్మా— దోషములవరకు యెందుకుగాని యీదినము తారను గలిసికొని యామె యుదంతము తెలుసుకొనవలయునే.

నవ— చాలు! చాలు! ఆమె వచ్చుచున్నట్లున్నది. ఇట్టిపిచ్చిమాటలామెకడ తేగలవు. ఘోషపడకు రమ్ము,

(ఇద్దరు నిష్క్రమింతురు.)

3 వ రంగము.

(తారపువ్వుల పళ్లెముతో ప్రవేశము.)

తార—(పళ్ళెమునుక్రిందపారవైచి చతికిలబడి తనలో)నిన్నుతలచుకొని ప్రార్థించుటనిశ్చయముగయగ్నిపయి నేయిబోయుటసుమా! ఓరీ! మదనా! ఇంతులపయినా నీపంతము. పతిచెంతనున్నను నీపంతమే సాగుట నా దురదృష్టమే. అయ్యో! నిన్నునిందించిన లాభమేమి? నీపనినీవుమానుదువా? కింకరసమానులగు నోతలిదండ్రులారా! నేనుసుఖపడుదునవియే నన్నీముసలిదేవతకు కట్టబెట్టితిరా? త్రిలోకాధి నాథునకు గురువయిన బృహస్పతిభార్య నగుదుననియు, సొమ్ములుధరింతుననియు బంగారమే భక్షింతుననియు, యోచించితిరేగాని, నాయౌవనముమాట నేయేట ద్రోసితిరి. యౌవనవంతురాలగు స్త్రీకి నీటుగాడగు పురుషునియందే మనస్సునిలిచియుండునుగాని, ధనవంతుడైనను, బ్రహ్మదేవునిదలదన్నినవాడైనను, ముదుసలినికోరదు. యౌవనపురుషుని సన్నిధినిగదా ధనము, నగలు, కావలెననికోరుట. అన్నముండినగదా యాధారములుకావలెను. ఛీ! దురాశాపరులగు మీతోనేల? మాలదైవమా! నన్నాడుదానిగా నేలసృజించితివి? సృజించితివిపో, నన్నుబాల్యమునందే చంపుకొనపోక యౌవనవంతురాలనుగా నేలజేసితివి! చేవితివయ్యా! నన్నీముదుసలిరక్కసికాబలియిచ్చుట? పోనిమ్ము! ఏముదుసలియో! శీలముగలస్త్రీలకు యిహ పర సౌఖ్యములు కలుగుననియొరగవేసుకొని జీవించుదమన్న యీమగడు—ఛీ! ఏడునాకుమగడా! యమబాధపడవలయునుగద, జనపనారపీచువలె గడ్డముగ్రుచ్చుకొనుటయేగాని, మనసారముద్దుపెట్టుకొనుటకువీలైనలేదుగద. ముఖమంతయు వెండ్రుకలే! ఛీ! అట్టివానియందు వెలయాలివలె లేనిమోహమునుగనబరుచుచుండవలె. కానిమ్ము భగవంతునిదూషింపనేల? ఆతనియనుగ్రహమువల్లనే గద యీచంద్రుడు నాయింటమెలగుట. సౌందర్యముగల పురుషునొకనిని జూచుచునయినసంతోషపడు చుంటిని. ఈతడుమద్భర్తకు శిష్యుడుగా నేల రావలయును? అయ్యో! ఏమి నావెఱ్ఱి. శిష్యుడుగాగాయెనిడల యిచటకు వచ్చుటకుగాని, నాయాటలు సాగుటకుగాని వీలే లేదుగద. కానిమ్ము సుధాకరా! చంద్రా! శశాంకా! నీనామోచ్చారణము చేసికొనియు, నీరూపము జూచికొనియుగదా, నేజీవించు చుంటిని. బాల్యమున నుండియు గంపెడాసతోనీకు సేవజేయుచుంటిని. ఆఁ ఏమంటిని! గంపెడాసతోనా? ఛీ! నాహృదయమెంత కలుషపూరిత మయినది? నాజన్మము కాల్పనే! చంద్రుని పుత్రవాత్సల్యతతో పోషించియాతనిరూపుజూచి భ్రమజెందుచుంటిని.

(తెరలో)

తత్స బ్రహ్మార్పణమస్తు.

ఉలికిపడి తనలో) జపము ముగిసినట్లున్నది.

(తెరలో)

ఓయీ! జయంతా! గురువుగా రగ్నిహోత్రములను ప్రారంభించు చున్నారు. నీవు యాజ్యమును గొనిరమ్ము.

తార— (తనలో) సరే! జయంతుఁడాజ్యమును తీసికొని పోవును. (అని యోచించి) పయిగా యీతఁడు నాభర్తకు శిష్యుఁడు. ఇది బయల్పడిన లోకములో తలయెత్తుటకు నాకు వీలు లేక పోవుట యటుండ భర్త నపకీర్తిపాలుసేయవలసి వచ్చును. ఇహపరములకుఁ జెడవలెను. అయ్యో! వెర్రిదాన! తార! నీకేమి పిచ్చిపట్టినదాయేమి? చంద్రుడు నిన్నంగీకరించి నప్పుడుగదా యీరాద్ధాంతము. అంత యదృష్ట మీదీనురాలికి గలుగునా? అయినను మనుష్యప్రయత్నము మానరాదు. అబ్బే! స్త్రీనగు నేను ప్రయత్నించుటయా? పైగా నేను ప్రయత్నించుచునే యున్నాను. నాయాట లాసాగసుకాదు — ఆ— నాయారవప్రాణము —కాదు నాప్రాణమే. ఊఁ-వట్టిదొంగ-చంద్రుని-వద్దసాగునా? ఆ! సాగకేమి? ఏమో? సాగినను సాగకపోయినను ప్రయత్నము మానను. అగ్నిహోత్ర శాల యందుండును. ఒకసారి చంద్రుని మొగముజూచివచ్చెదను. నే లేకుండయేలయగ్నిహోత్రములుచేసితిరని, భర్తపై యలిగెదను. చంద్రుని కోపము బాప నావద్దకు బంపును. అప్పుడు నాయాసదీర వాని చెవియందేకాంతముఁ జెప్పుదానివలెచెక్కులపైనాముఖమునాని తనివి పొందెదను. ఆహా! వానియందమేయందము. వానిచెక్కులు దూది పింజల వలె మెత్తగానుండి నిగనిగలాడుచుండును. ఆభాగ్యశాలి! నాకన్నుల పంట! నాజీవితాధారము! నాచంద్రునిఁజూచి సంతోషించుటకు (తెరలో జేగంటవినబడుచున్నది) పోయెదను.

(తార నిష్క్రమించుచున్నది.)

సుజ్ఞానోదయము.

ద్వితీయాంకము.

1 రంగము—ఉద్యాన వనము.

——:o:——

పుష్పకుటీరము.

(చంద్రకాంత వేదికపై చంద్రుడు ప్రవేశించుచున్నాడు)

చంద్రు— (పుస్తకమును క్రింద బారవైచి తనలో) ఔనదినిజమే. కాకున్న యాశ్లేషార్థములు, యావగలాడి తనము, చిరునగవు హావభావ విలాసములు, పూరక గన్పడవు. ఒకవేళ చనువుచేత పుత్రి సమానునిగా నెంచి చేయుచున్నదేమో? కాదు. అట్లయినచో నెవరయిన వచ్చిన మానుటయేల జరుగును? సిగ్గుచేతనా! అవును. కొందరు స్త్రీలు చనువుగలవారియొద్ద యనేకకార్యములు యనుమానాస్పదములయినవే-దురుద్దేశ్యము లేకుండ జేయువారు గలరు. అది వట్టి యమాయికత్వముచేఁ గలుగును. పోనిమ్ము యీమెది దురుద్దేశ్యమే! ఆఁ! దురుద్దేశ్యమా? నాపట్ల దురుద్దేశ్యము కాదు. నన్ను పెద్దవానిని జేయుటకే. నాకుప్రియముచేయనే—చేసిన

దనుకొందము. ఏమంటిని? అయ్యో! నాకీ యంతరాత్మ లేక పోయినను సుఖపడువాడను గద. గురుద్రోహి సుధాకరుండని నాకు పేరురానున్నది కాబోలు. దీపమును పండని భ్రమసి దానిపైబడి మగ్గు శలభంబుకైవడి గురుభార్యవిషయమై నాకీద్రోహచింత కలుగదు. (ఆలోచించి) నా సహపాటి యింద్రుడులేడా? దీని కేమిగాని నేజదివిన శృంగార ప్రబంధములయందలియు, నాటకములయందలియు, యందందు వర్ణింపబడిన సుందరీమణుల నెరజాణతనంపు లక్షణములీమెయందు గానవచ్చుచున్నవి. బలె! జన్మమన బృహస్పతి— అబ్బె— పిల్లికి రొయ్యల మొలత్రాడు వలె—కోతికి కొబ్బరికాయవలె — వాడు సంతస పడునేమోగాని వానికేమి దెలియును సరసము! ఆరే! పాపాత్మ! చంద్ర! గురుదూషణ నిన్నిహపరదూరుని జేయును. పైగా గురుభార్యను జేపట్ట నుంకించుచున్ననీ పాట్లేమగునో! అరే! పాతకమనియైన యోచింపవా? అయిననేమి? పాపమో గీపమో.

కం॥ యీవనిత బెళుకు చూపులు
భావజు తూపుల వితాన • పైఁ బర్వినచో
నేవేదము లేశాస్త్రము
లేవాదము లేవివేక • మేలానిల్చుࡤ ॥

మరియును

చ॥ మెలకువ సజ్జగాంచి తమి మించి నయంబున బుజ్జగించి వై
పులనెలయించి వింతసొలపుం దెలుపుం బలుకుࡤ వగల్ దగࡤ
గళల గళించి భావములుఁగాంచి రతిం దనియించి వేడ్కనీ
చిలికలవేణి గూడవలదా యిలఁదాఁదను వెత్తనందుకుࡤ ॥

చ॥ తలపగ సాహసంబు తలఁదండ్రిలు విన్నను తాళకీగురుం
డలిగిన్న మోసమింద్రుహృదయంబునకుం వెలియౌదునందుపై
పొలతుల నమ్మగూడ దెటుబోయెటు లౌనో యిదేల తానె యీ
చిలుకల కొల్కి బల్మిఁ దయచేసిన చూతమదెట్లు వచ్చునో॥

అయినను తొందరపడి శాశ్వత స్వచ్ఛ కీర్తిని నలుపు చేసి కొనరాదు గద.

(తెరలో)

సుధాకరా. గురువుగారి యాజ్ఞ యైనది.

(పుస్తకమును తీసుకొని నిష్క్రమించును.)

ద్వితీయాంకము.

2. రంగము బృహస్పతి గృహమునందలి వేదాధ్యయన మండపము.

(ప్రవేశము బృహస్పతి, చంద్రుడు, జయంతుడు, కొంచెముదూరముగా తలుపుచాటున రవిక కుట్టుకొనుచు తార),

బృహ— నాయనా! తారామనోహరా! సద్బుద్ధులు గరపినప్పుడవి గ్రహించుసూక్ష్మబుద్ధిగలశిష్యులయందుగురువులకు వాత్సల్యముండుట సహజము. నీవు మిక్కిలి కుశాగ్ర బుద్ధివి. నిన్ను పొగడుచుంటినని కొనెదవేమో? అట్లుకాదు. యోగ్యునకు వివాహముచేసిన కన్య సుఖియైసంతానవంతురాలగునట్లు నీ వంటివానికి చెప్పిన విద్యసద్వినియోగమౌటయే గాక గురువులకు కీర్తిదెచ్చును.

చంద్రు— ఇదియంతయు తమ యనుగ్రహఫలితమే గదా.

తార— (చంద్రునిపై చూడ్కులు నిల్పుచు తనలో) ఈ యుపన్యాసమంతటిలోను "తారామనోహరా" యనుమాటయే నాకు పదివేలు. దేవగురువైన నీ యాశీర్వచనము సద్యఃఫలము నీయవలయునుగద!

జయం— (తనలో) నాయెదుట చంద్రుని పొగడుట— అందులో గోరంతలు కొండంతలుగాజేసి పొగడుట నన్ను దూలనాడుటయే. మాకొంప చెడతిని మాకే ప్రతికూలుడుగానున్న యీదేవగురువుదీనికి తగిన ఫలము ననుభవించునట్లు చేయకుండిన నే నింద్ర కుమారుడను గాను. (ముఖము చిట్లించి ఆలోచించి పెదవి విరచి) అయినను వీనితో ఏమి?

బృహ— సుధాకరా! మధువాసరములను వర్ణించుచు నొకపద్యము నాశుధారను జెప్పుము.

చంద్రు— చిత్తము (అని కొంచెమాలోచించి)

సీ॥ ఏలాలతాజాలడోలాసమాలోల
బాలామణీగాన భాసురములు।
ధీరానిలవ్రాత ధారాచలచ్చూత
దూరాపతద్రజోధూసరములు
మోదావహానంగ వేదాభరవభృంగ
ఖేదావహాజ్ఞాతకేసరములు
నాళీకదృక్కాంత పాళీనవైక్రాంత
కేళీపరిస్ఫూర్త కేసరములు॥

గీ॥ కనదగెన కుంతకలకంఠకంఠనాద
పటహభటాహ్వానకుపిత! బిభ్యత్ప్రపంచ
పంచసాయక మదహస్తి పైసరములు
మాసరమ్ములు మధుమాస వాసరములు॥

బృహ— బహుబాగుగ చెప్పగలిగితివి సుమీ !

చంద్రు— ఇదియంతయు మీ యాశీర్వచన ఫలమే!

తార— (తనలో) ఇంక నీప్రత్యుపకారమే మిగిలియున్నది. గురువునకో గురుభార్యకో ప్రీతింజేయకున్న కృతఘ్నుడవగుదువు సుమా!

(ప్రవేశము దేవదూత)

దేవ— అదుగో! యాంగీరసుడు శిష్యద్వయముతో ముచ్చటించుచు చలువపందిలిక్రింద సునాసీనుడైయున్నవాడు. నేబోయి యింద్రుని సందేశము దెలుపవచ్చును. (సమీపించి) దేవగురూ! దేవదూత ప్రణమిల్లుచున్నవాడు (అని మ్రొక్కుచున్నాడు).

బృహ— కళ్యాణమస్తు. ఇంద్రునకు సేమంబేకద? అసురబాధ లేమియు లేవుగద!

జయం— (తనలో) మా బాబయ్యగారీ దూతను నాకొరకై పంపియుండవచ్చును.

దేహి— గురూజీ! తమ యాశీర్వచన ప్రభావంబున యింద్రుడు సేమంబుగా నున్నవాడు. అసురబాధ లేమియును లేవు, గాని తమను

జయంతకుమార సహితంబుగ నొక యాగముసేయుటకై పిలుపు నన్నిచ్చుటకు పుత్తెంచిరి. మరేమియు విశేషములులేవు.

తార— (తనలో) అమ్మయ్యా! ఈశని వదలిపోవును. చంద్రుడుగూడ వీని తోఁబోవునా?

బృహ:— అటులనా! (కొంచెముయోచించి) ప్రియసఖి!

పంచచామరము

పయోజపత్రనేత్ర గోత్ర పత్రభంజనుండు స।
త్ప్రయోగమైన యాగమర్థి తానొనర్చు పూనికిన్
ప్రియంబునన్ రయంబు మీఱఁ బిల్వఁబంచె నన్నయో
వియోగ వేగ మెట్లు లోర్తువే గజాంద్రగామినీ॥

తార— ఏమి? చాలుచాలు!

శా॥ ఔలెండే మిటి మాట హాపయనమా హాస్యానకుం బల్కుటో
బాలిన్నా హృదయంబు జూచుట కొ నాపైగోపమో కాకనన్
జాలింబెట్టెడి లాగొ నైజమొ కటా నన్నొంటెంగానుంచి పో
నేలీలన్ మనసొగ్గె మీకునహాహా యేనామిమునుంబాయుటల్॥
(తలవంచుకొని విచారము నభినయించుచున్నది.)

బృహ— ప్రియసఖీ! నీవు పట్టి వెర్రిదానవు సుమీ! ఇటు జూడుము. నే నీపై కోపగించి పోవుచుంటినా? దేశాంతరములకు బోవుచుంటినా?

తార— దేశాంతరములకు గాదు లోకాంతరములకే బోవుచుంటిరి.

బృహ— (నవ్వి)

శా॥ ముల్లోకంబుల నేలు రాజు సవనంబున్ దీర్పరమ్మన్నచో
నుల్లంఘింపగరాదు గావున దదుద్యోగంబుగా జేసిసం
పల్లాభంబున వేగవత్తు నిపుడాత్మన్ ఖేదముం జెందకే
యిల్లున్ వాకిలి జూచుకొమ్ము మదమత్తేభేంద్రకుంభస్తనీ॥

తార— (తనలో) ఇంకను నటించవలెను. (ప్రకాశముగా) నేనేమిచెప్పుటకు నోరాడకున్నది.

బృహ— సుకుమారీ! యిటు వినుము. పైనము తప్పదు.

చ॥ అలుకలు దువ్వరాదు సరసాన్నములన్ భుజియింప రాదు మై
కలప మలందరాదు తిలకంబు రకంబుగ దిద్దరాదు సొ
మ్ములుగయి నేయరాదు సుమముల్ ధరియింపఁగ రాదు సాధ్వియౌ
నలినదళాయతాక్షితన నాధుడు చెంగటలేక యుండినన్॥

తార— నన్నొంటిరి పాటు చేసి బోవ మీకాళ్లెట్లాడ్లుచున్నవి!

బృహ— ఒంటిరి బాటేల? ఇంట చంద్రుడుండునుగదా? శిష్యబృందము లేదా! అదియునుం గాక నేనింతవరకేల చెప్పుచుంటినో గ్రహించ లేక పోతివిగద.

ఉ॥ ఇచ్చటి యగ్నిహోత్రితతు లెవ్వరి పాలతిథి వ్రజంబులన్
వచ్చిన యాప్తబంధుల ఘనంబుగనెవ్వరు పూజనేయు వా
రిచ్చటనున్న శిష్యులను నేగతి నన్నెడబాయలేని బ
ల్మచ్చిక నీవు వచ్చిన బలాయబలాప్రబలౌఘ మంటదే॥

తార— మీచిత్తము నేనెట్లు చెప్పుటకును నోరాడకున్నది.

బృహ— అదియునుంగాక,

క॥ నటవిట వారవధూటీ
పటలీసంవృతము స్వర్గపట్టణమటకుం
ఘటకుచయుగ సతులకు నే
గుటయుచితమె వలదు మదిని గోపము నాపై॥

తార— ఒంటిగ నుండుట కలవాటులేక యిట్లనుచుంటిని. నాథ యస్వభావము మీరెరుగనిది కాదు.

బృహ— అది నేనెరుగనా? అందునకే నేను చంద్రునిటవిడిచిపోవుచుంటిని. ఈతండు.

చ॥ వయసున బాలుడయ్యు బరువంబగు తెల్విని చాల పెద్దయెం
తయుంగృహ కృత్యవర్తనలనర్ మరపించును నిచ్చలుర్ సుఖో
దయమున నెండకన్నెరుగడారయ జూచిన గందు మేను స
త్ప్రియహితవర్తనుండితని వేరుగ నెంచకుమా తలోదరీ॥

తార— (తనలో) చంద్రుని జేరుట కింతకన్న మంచి యదనెప్పుడు? మారా! నీపాగరిక నే నణచెద! దైవమా! నాపైనిప్పటి కనుగ్రహము కలిగినదా! (ప్రకాశముగా)

మనోహరా! విరహసాగరంబు దాటనేదారి! మీయానతికిం సమ్మతింపబడితి. అన్నగారాతిజన్నంబు సేయించి పిమ్మటనిమిషమాత్రంబైన నచటనిలువ వలదు. మీమాటజవదాటనే[illegible]నేలనే? ఆత్మకుమారునిం

బలె యీయాత్రి కుమారుని బోషించెద. విశేషించి నేట నుండియు ప్రాణపదంబుగా గారవించెద. మీకుంప్రియుండట యాతనియేనుం బ్రియునిగా తలంప వలవదే. ఇచ్చటి విచారంబులు మాని నెమ్మదిగా పయనము పోయిరండు.

బృహ— ప్రాణసఖి! మేము బోయివచ్చెదము జాగ్రతసుమా! నీవువట్టి బేలవు. (జయంత దేవదూతా చంద్రులతో నిష్క్రమణ)

తార— (తనలో) అమ్మయ్య! ఈపీడవదలినదికద. చంద్రుడు గురుని సాగనంపివచ్చులోపల నే సింగారించుకొనియెదను. అతని దయ యెట్లుండునో? కానిమ్ము? (నిష్క్రమణ)

Saraswata Niketanam
Acc. No. 9798
Vetapalem

9770

సుజ్ఞానోదయము.

తృతీయాంకము.

రంగము—ఉద్యానవనము.

——:o:——

(ప్రవేశము. నవమాలిక)

నవ:— నేటికి తారయదృష్టము పండినది. అందుకనే యంతమురియుచున్నది. ఆమె యేమినోమునోచెనో! యీచుక్కలగమికాని జతకూడుటయబ్బె. ఇంతకుయీమె రేఖమంచిది.

పద్మా— (నవ్వుచు ప్రవేశించి) ఎవరిరేఖయే?

నవ— మన తారదే!

పద్మా— అవును. ఇపుడామె.

ఉ॥ ఒంటిగనబ్బెజంద్రుడిపుడొంటిగవాతెరజుంటి తేనియల్
గ్రొంటనిపేర్మిమగ్రోలిరతికేళినిదేలకయున్నముత్యపుం
బంటవలంతివింటిదొర బారికినోరువలేనటంచు నా
తుంటరిగుబ్బలాడి వగతోవిగతోరువివేకపాకయై॥

చంద్రుడు గురుని సాగనంపబోయెను.

ఆమెయు.

సీ॥ సరసాన్నపానము ల్పాకపాకంబులు
వింతవింతగజేసి దొంతినునిచి
యొప్పైననలుగులు నుష్ణోదకంబులు
నొనరమజ్జన గేహముననొనర్చి
చెలువొందువలువలు వెలహెచ్చుసొమ్ములు
పొందుపుక్కటట్టల బొందుపరచి
కుంకుమంబురసంబు గోరజవ్వాజియు
రతనాలగిన్నెల జతనపఱచి
పువ్వుటెత్తులబొట్లముల్ నివ్వటించి
పొంకమునగేలి గృహమునలంకరించి
యింతియాతనిరాకకు నెదురుచూచు
చుండెదారామనో వల్లభుండు వచ్చె॥

నవ— కాని. యిది బహు దుర్మార్గముసుమా!

పద్మా— యింతకు చంద్రుడంగీకరించవలెనుగదా.

నవ— అయినను చూతము.

పద్మా— చూచుటకేమున్నది. యీమె తన నెరజాణతనమునకు తగిన హావభావావిలాసములు ముప్పిరిగొన, యిప్పుడే తనహొయిలుగనపరుప ప్రారంభించినది. చంద్రుడురాగానే యాతనితో తనభావము వెల్లడియగునట్లు "తారా మనోహరా!"

ఉ॥ ఊరికిబంపివచ్చితివె యొజ్జలునీగురుడమ్మచెల్ల సం
సారముమీదిభ్రాంతి జనజాలడుదవ్వగసాగిపోయె నే

దారునరాడుగామురలి దైవకృతంబుననొంటిపాటుచే
కూరిన దింక నీమనసు కూరిమి నేగతి నాదరించెదో॥” అనియున్నది.

నవ— అతడందు కేమనెను?

పద్మా— యేమియు బదులుచెప్పక యూరకొనెను. అంతటితో యామె యూరుకొనక

గీ॥ ప్రొద్దువోయెను లెమ్మిక సుద్దులేల
శిరముమజ్జన మొనరింప సరుస నేటి
కనుచు నమ్ముద్దుచాన యత్యాదరమున
నలపుసోలపును వలపుసయ్యాటమెసగ॥

నవ— (ఆతురతతో) తరువాత యేమి చేసినది?

పద్మా— చేయుట కేమున్నది! తన మనోరథ మీడేర్చుకొనుటకు

గీ॥ చెండ్లగెలిచిన మెఱుగు పాలిండ్లతోడ
బీరములు చూపవచ్చు జంబీరములను
జించి సారస్యమంతయు వంచివట్టు
నిమ్మపండ్లరసంబుల నెలతయంటె॥ మరియు

మ॥ తరుణీరత్నము బాలకై తకదళోదంచన్నఖాగ్రంబులన్
గురులన్ మెల్లన, జీరిపాయలిడి చిక్కుల్ పాయఁగాఁ బ్రాముచున్
గరపంకేరుహరత్నకంకణఝుణత్కారంబు తోరంబుగా
వర గంధామలకంబుఁ బెట్టెను సుధావారాశి తోల్పట్టికిన్॥

ఉ॥ జాఱుపయంట జెక్కుబిగి చన్గవనిక్కఁగ బాహుమూలశ్రీం
గారరుచుల్వెలిం బొలయఁగానగు మోముచెమర్ప రత్నకాం

చీరవముల్ సెలంగ నభిషేక మొనర్చె లతాంగి వానికిన్
మారునిమాఱు సాగర కుమారునిఁ బట్టముగట్టినోయనన్॥

నవ— మనముపోయి యామె యేమిచేయుచుండెనో కనిపెట్టవలెనే!

పద్మా— సరే! అదుగో యా మల్లెపందిరవద్దకువచ్చి పూలుగోయుచున్నది. మనమా మాధవీలతా గృహముకడ కేగినచో యామెచేయునదంతయు కనిపెట్టుటకు వీలుగానుండును. రమ్ము! (అని నవమాలికను చేయిపట్టుకుని మెల్లగా పోవుచు నిరూపించి), చూచితివా!

సీ॥ పసమించు మాదగపాక పోరువలచే దడియారనొత్తి కుంతలము లార్చి
సాంబ్రాణిధూపవాసవనించి జవ్వాది చేనంటుచును కురుల్చిక్కుదీర్చి
అఱువిరివిరిజాజి విరులఁజుట్టిన జాఱుసిగను జంటరుమాల సొగసు పఱచి
తళుకునిచ్చలపు నెత్తమ్మిపూలబవంతి పుట్టంబు హాయలుగాఁ గట్టనిచ్చి
కమ్మకస్తూరిచే తిలకమ్ముదీర్చి । యొంటిపజ్రింపు బావిలీ లుంగరాలు
చేసరాలును సరిపెణల్చిలుకతాళి । పంకజేక్షణ వాని కలంకరించె॥

నవ— వంటయింటికేసి చూడుము. ఆమె పువ్వులు గోసికొని తనవెంట నడియాడు లేడి పిల్లను చూడకుండగనే చరచర యింటిలోనికిబోయి చంద్రునకు భోజనప్రయత్నము చేయుచున్నది.

పద్మా— అవునే.

చ॥ బలురత నంపుచెక్కడపు పళ్లెరముంచి పసిండిగిండిలో
సలిలమునుంచి ముత్యసరిసన్నపు బియ్యపు టన్నమొల్కఁ ప

ప్పలు పాడికూరగుంపు కలుపున్వడియంబులు చారు లూరగా
యలు కలవంటకాలు పరమాన్నమిడెన్ లలితాంగివానికిన్॥

నవ— అబ్బ! తారయెంత ప్రౌఢాంగనయే!

పద్మా— కాని తనశీలము బూడిద గలుపుచున్నదిసుమా! అటుచూడు.

సీ॥ విరహాగ్ని నీరీతిగరగె నామానసంబనినట్ల వెన్న గాచిన ఘృతంబు
పాలబోల్వయా సునీపాలుసేయుటకిదే యానవాలన్నట్లు లానవాలు
నెమ్మినీరీతి నాకెమ్మోవిగ్రోలుమీ పూనినీవన్నట్లు పానకంబు
తనవచోమాధుర్య మెనయునాయివిచూడు మన్నట్లు మేలిరసాయన
ములు

నొప్పగాగిన్నియలనుంచి యుపచరించి
పాణింపకజ కంకణ క్వాణమెసగ
బువ్వసురటిని విసరచు భోజనంబు
[illegible]యించెదనమనః కాంతునకును॥

నవ— అదుగో! చంద్రుడు భోజనము చేసి పుస్తకము చేతబుచ్చుకుని
మనకెదురుగానున్న లతామండపమున కావలగా వచ్చుచున్నాడు.
మనము కనబడుదు మేమో?

పద్మా— (అటు చూడకయే) మనకుయతనికి చాలాదూరముగలదు- చెట్లు
చాటు. ఇటుతారను చూడుము.

సీ॥ తేటయౌ గొజ్జగి నీటమజ్జనమాడి వలిపెచెంగావి పావడ ధరించి
పసిడిరాయంచు బవంతి చీరధరించి. రాణించుపైఠాణి రైకదొడగి
వదనాంబుజమున జవ్వాది చారికదీర్చిగొప్పగా సెబ్బాజుకొప్పుబెట్టి
గమగమ వలచుకుంకుమము మేనసలంది మృగనాభి పంకంబుమెడను
బూని

మినుకకాటుక లేఖకన్గొనలదీర్చి
చరణయుగమున లత్తుకజాజు కొలిపి
తనయొయ్యారంబు నిలువుటద్దమునఁ జూచి
యిప్పుడుఁ గై సేసి గడిదేరు యీమిటారి॥

ఇకయామె యాభరణ సుభూషితురాలయి చంద్రునికడకేతెంచును.
ఆమె యీదారినే వచ్చునేమో పోవుదమురమ్ము.

(అనినిష్క్రమింతురు)

తృతీయాంకము.

2. రంగము. పూలవనము

(లతామండపమునందు పరివేష్టించి చంద్రుడు ప్రవేసించుచున్నాడు)

చంద్రు— (తనలో) నేటి దినము గురుభార్య చేష్టలు, మాటలు జూచిన
నాకు మిక్కిలి సందియముగా నున్నవి. గురువుగారావూరలేరు.
యేమికానున్నదో తెలియదు. కాని యామెవిడెమిచ్చినప్పుడుయామె
ముఖముచూచియే తీరవలెను. నేటిదినము వెనుకటి వలెగాక స్నాన
పానభోజనాదుల యందు భర్తకు భార్యసేయు సేవవలె బహుభక్తి
శ్రద్ధలతో మెలంగుట యేగాక, ముసిముసి నగవులతో, నాయందు
మిక్కిలి ప్రేమఁగలిగి యున్నట్లు సంచరింప జొచ్చినది. నిజముగా
నన్ను ప్రేమించినదిగా నోపు.

తార— (అతిసౌందర్యముగా సింగారించుకొని ప్రవేశించి తనలో) చంద్రు
డుభోజనముకాగానే వెడలి పోవుచుండగాఁ బిలచి విడెమిచ్చితిని.
అతడా విడెమును పుచ్చుకొని భోజనసమయమందు నాకుసహాయ

ముగా కూర్చుండు ననుకొనునంతలో యెచటికో కనుమరిగెను. అతడు ప్రతిదినము పాఠములు చదువుకొను లతామందిరముకడ లేడు. మరియొకచోట నాకై వేచి యుండునా? లేక నన్ను వేళాకోళము చేయ నుంకించి దాగియుండెనా? బహుశః నాచేష్టలతనికిఁగిట్టక యెచ్చటికైననుఁ బోయియుండడుగద!

(ఇటునటు వెదకుచున్నది.)

చంద్రు— ఇదిగో! యీటక్కులాడి వచ్చుచున్నది. యిక యీరంగము నెట్లుమార్చునో? దైవమా నీదేభారము. (చదువుట నభినయించును)

తార— (తిరిగిచూచితనలో) ఇదిగో! రతియోగ్యమయిన రహస్య లతామందిరమునందే చేరియున్నాడు. బలె! నాయూహ నితడు కనుగొని నాకై వేచుచున్నట్లు తోచుచున్నది. యీతనిచూడనట్లు లేక వేసెదను. (ప్రకాశముగా) సుధాకరా! గురువుగారి యాజ్ఞకువ్యతిరేకముగ యబలనగునన్ను యింటనొంటరిగా విడచి యెచటకుబోతివి? ఇసీ! ఇందు చంద్రుడు లేడు. (నడచుచున్నది.)

చంద్రు— (ఆమెవైపునకు లతతొలగించి చూచి) నన్నే వెదకుచు వచ్చుచున్నది. ఆహా! యేమియీయామె యందము!

శా॥ ఔరాచక్కదనంబుహాహొసు మురిపెంబయ్యారె యొయ్యారమా
రౌరామైసిరి హైసరే సొగసు మేలాహా విలాసంబుల
జ్ఝారే జవ్వనమద్దిరా వగలు మజ్ఝారేతనూ విభ్రమం
బీరామామణి తోడ నీడుఁగలరా యీరేడు లోకంబులన్॥

ఏమి!

గీ॥ కొమ్మకాదిది బంగారు బొమ్మగాని
యింతిగాదిది జాజి పూబంతిగాని

కలికిగాదిది మరుని పూములికిగాని
భామగాదిది లావణ్య సీమగాని॥

తార— (తనలో) ఎంత వెదకినను కనుబడకున్నవాడు. వెనుకటి లతామంటపమున పొలిచ్చులేడిని, చెట్లమాటునచూచి చంద్రుడను కొంటెని పిలిచినను పలుకలేదు. ఎక్కడికేగెనో! (ఇటునటు వెదుకుట నభినయించి) ఇదుగో! నాబహిఃప్రాణము. లతామంటపమున కూర్చుని యున్నాడు. ఇప్పుడేమి చేయుదును. దగ్గరకు పోయి కూర్చున్నచో నేమిచేయునో చూతము. (అట్లుచేసి ప్రకాశముగా) సుధాకరా? నీవు కూర్చుండుట వలన యీచంద్రకాంత శిల యెట్లు చెమర్చినది. చల్లగానున్నది. కొంచెము నీప్రక్కనుకొంతసేపు కూర్చుండ నియ్యకొందువా! ఏమిటి యాలోచించుచుంటివి?

చంద్రు— (కొంచెము తొలగి తనలో) అయ్యో! ఎంతసమాధానము చేసికొంద మన్నను గురుభార్యకద! పోనిమ్ము! తొలగుదుమన్న, యీమె కూడ మన్మథునకే సహాయపడుచున్నది. దగ్గర కూర్చుండిన వనితనెట్లుపొమ్మని చెప్పను. అయినను యిట్లుచెప్పిచూచెదఁ (ప్రకాశముగా)

మ॥ ఇదియేమిచ్చటి కేలవచ్చితివి నీకింటంబనుల్లేవె యి
ప్పుడు పోపో పతియూర లేనియెడ నీపల్పోక శృంగారముల్
సుదతుల్సేయుదురే రహస్యమున నిచ్చో చేరి నాచెంత నుం
డెదవిట్లుండినలోకు లూరకయసందేహింపరే చూచినన్

తార— (చిరునవ్వునవ్వుచు)

ఉ॥ వచ్చిన నేమి రావలసి వచ్చితి నేపనియున్నదింట ని
విచ్చట నుండగా మనసు కింపగు సొమ్ములు పెట్టి నంత నే
యుచ్చము లేని నీసరస నుండుట కేనియు నోచనైతి నా
యెచ్చటనున్న నేమి మనకేమిటి కెవ్వరు సంశయింపగన్॥

ఉ॥ కాకయె సంశయించినను కాదన నేటికి గంతుబారికిన్
లోకువగాని వారు ధరలోఁగలరే యిపు డిన్ని నాళ్లకున్
చేకురెనొంటి పాటిచట చేసిన పుణ్యముచేత నింకనన్
గాకలఁ బెట్టకే వినుముఖాముఖి బల్కెద దాఁచనేటికిన్॥

చంద్రు— (తనలో) ఆహాస్త్రీలసాహసము.

క॥ నిలువరమయ్యెను మునునా
తలచిన యదిమది విరాళి తహతహబడి తా
నెలమిన్ బైకొన వచ్చెను
కలకంఠుల నమ్మరాదు గాకలనైనన్॥

తార—ప్రియా!

ఉ॥ నీచెలువీటు నీసొగసు నీరసికత్వము నీవిలాసము
న్నీనవమోహనాకృతియు నీయెలప్రాయము జూచి చూచియున్
మానని ప్రేమ గేచి యభిమానముచే తమిదాచియున్ననా
ళ్లెను మనోజు బారికి సహించితి పొంచితి మోహముంచితిన్॥

[illegible],

సీ॥ కమ్మని నీముద్దు కెమ్మోవిగని యాస మీఱంగ గ్రుక్కిళ్లు మ్రింగి మ్రింగి
యొఱపైన నీదు పేరురముచందము జూచి గుబ్బచన్నుల బయల్ గ్రుమ్మి గ్రుమ్మి
యింపైన నీచెక్కు లీక్షించి ముద్దిడ నూరకే వాతెర యొగ్గి యొగ్గి
చూడ చూడగ వింత సొబగైన నినుగాంచి తహతహపైబడ దలచి తలచి

గీ॥ యెపుడు పైకొందు ముచ్చట లెపుడు గందు
నెపుడొదవు బొందు విరహాగ్ని యెపుడు డిందు
ననుచు నేనుందు నేటికి నబ్బె సందు
లీలఁ బెంపొందు రతుల దేలింపుమిందు॥

చంద్రు— (తనలో) ఆహా! ఈ మెస్త్రీజన సహజనైజమగు సిగ్గు విడచి తెగించి యిట్లు మాట్లాడుచుండ నేనేమి చేయువాడ. (ప్రకాశముగా)

క॥ తగునే నీకిది యెంతటి
తెగువే యీసుద్దొకింత తెలిసిన జగతిన్
న్నగవారడి యపయశమున్
మగువా చేపట్టినట్టి మగవానికగున్॥

తార— (కౌగలించు కొనబోవును)

చంద్రు— (తిరిగి తప్పించు కొనును)

తార— ఏమి! (కొద్దికోపముతో)

ఉ॥ ఎంచఁగరాని మోహమున నేనిటు పిన్నటనాటనుండియుం
పెంచితిఁ బెద్ద జేసితిని బేర్మిగ బ్రాయము వచ్చి నంగనే
యెంచక మాటలాడెదిపుడిన్ని ప్రియోక్తు లకిమ్ము బుట్టెగా
మంచిది నిన్నుగూడుటకె మాకుస్వతంత్రములేక పోయెనే॥

శివ శివా! (చెవులు మూసికొని సాలోచనముగా)

చంద్రు— వనితా!

క॥ కోపము వలదిది నీకీ
పాపమునకు జొచ్చినం బ్రపంచంబున నిం
కేపాలతి మగని యొద్దన్
గాపుర మొనరించు వలదు కాపథ మతివా॥

తార— ఈ శ్రీరంగ నీతుల కేమి గాని యిదివినుము.

ఉ॥ బాలిమవంబునం దణచి పాత్రియము వ్యర్థము చేసి యారకే
దూలినవేమి పుణ్యమని దోచెను మున్నల దారు కావన
స్త్రీలు గిరీశునిన్ గలయరే పవిత్ర భామలు శౌరిఁ గూడరే
యాలలనాశిరోమణుల కందున నిందునవేమి చెప్పవేమా॥

అదియునుంగాక

సీ॥ కన్నకూతురటంచు నెన్నకభారతీ తరుణిగూడడె నీపితామహుండు।
మేనత్తయను మేర మీరరాధిక తోడ నెన యాడె నిన్ననీ యనుఁ
గు బావ।

పదినె యంచు నొకింత వావి లేకను జ్యేష్ఠ నెలతతో బొందఁడె నీ
గురుండు
మునిపత్ని యనకహల్యను పట్టడే నీదు సహపాఠి యగుపాకశా
సనుండు

గీ॥ యిట్టి మీవారి నడతలు గట్టిపెట్టి
యిమ్మనే చెల్లన్యాయంబు లాడె దార
కడకు నీరంకు నీవెఱుగని విధాన
దూరెదవు నన్ను చలపోరి దోసకారి॥

చంద్రు— కొందరవినీతులయిన యందరు కావలెనా? అదియునుంగాక నీవుపైచెప్పిన జాపితా యందు ముందు కాముక జనులు మనలను గూడ నెక్కించి శాశ్వత యప్రఖ్యాతిని యాడి పోసు కొందురు. అదిగాక యిహపరములకు చెడవలెను. నీతి శాస్త్రవిరూరులము గావలెను.

తార— ఇవియన్నియు నేనెరుగనివి గావు. నీతిశాస్త్రము రచియించిన వారి హస్తముల యందే చరుకు గాని, మనో దౌర్బల్యము వారికే యెక్కుడు. నీతి యితరులకు సులభముగా చెప్ప వచ్చును గద. చూడుము నీతిశాస్త్ర కోవిదుల రహస్యమును నీవుగ్రహించలేకపోతివి. నీచదువు లెందుకు. నీయమాయికత్వమునకు నాకునవ్వువచ్చుచున్నది.

ఉ॥ లోకము లోన గొందరబలుల్పతులంద నియింపలేకన
స్తోకము నీమనన్య పురుషుల్ దమ కాంతల నంటకుండ తా
టాకులలోన వ్రాసిరి పరాంగన గూడిన పాపమంచు న
య్యాకుల పాటుఁ జూచి యిపుడాకులపాలైనయంగ నేటికిన్॥

చంద్రు— నేనది నమ్మజాలను. ఇది మిక్కిలి పాపము. నన్ను వృధాగా పాపసంగ్రములకు దింపకుము.

తార— మనోహరా!

ఉ॥ పాప మటంచు నీపనికి పైకొన కుండితి వేని కంతు సం
తాపముచేత నాతనువు దాళఁగ లేదసుమంత నీకు ని
ప్పాపము బోవు టెట్లు నను పాలన సేయుము నీవు దీననౌ
పాపము నాది ప్రాణ పరిపాలన పుణ్యము నీది వల్లభా॥

చంద్రు— కాంతా!

తార— ప్రియకాంతా యని పిలువ రాదా?

చంద్రు— ముందు నీపాతి వ్రత్యము చూచు కొనుము.

తార— మనోహరా! నాచేత యెందుకు ప్రేలించెదవు. నాపై జాలికలుగదా? నీమనస్సు కరుగదా? యీతర్క మెందుకో?

ఉ॥ ఏలర జాలి బెట్టి దిపుడేలర వేగమె యెన్ని పువ్వులన్
వ్రాలదు తేఁటి యట్లు మగ వాడను వానికిఁ దోసమున్నదే
బాలిని దావె పైఁబడిన భామనుబిగ్గ కవుంగలించినన్
జాలదె యింద్రభోగ పదసౌఖ్యమునన్ మరి వేఱె యున్నదే॥

(దగ్గర చేరబోవును)

చంద్రు— వనితా! నీవిట్లు మన్మథ బాణా పరంపరలకు లోనయ కుండ నేల?

యోర్చు కొమ్ము. గురుని యందేమనస్సు నిలుపుము. చెడి పోకుము. చెప్పునది వినుము.

తార— వయసు కాదా! మనోహరా!

సీ॥ చిత్రజాకారని చెలువు జూడగలేని
కమలాక్షినిలువాలు గన్నులేల!
కాంతుడనినుఁజేరి కౌగిలింపగలేని
జక్కవగుబ్బల చన్నులేల
ప్రాణేశనీప్రక్క పవ్వళింపగఁలేని
తరలాక్షిచక్కని తనువదేల
రమణనీతోఁగూడి రతికేళివనతున
బాలికామణియేల ప్రాయమేల

గీ చిన్నవయసుననుండియు నిన్నెకోరి
యున్ననను బోయ మరునికి నొప్పగించి
తేలజూచిన నిన్ను నే నేలవిడుతు
కోర్కె దీరంగ నీకపైకొందు గాక॥

చంద్రు— అయ్యో భామినీమణీ! యెంత జెప్పినను బూడిదలోపోసిన పన్నీరు జేయుచుంటివిగదా!

తార— నీవాటి నేనా?

చంద్రు— ఏమిటి?

తార— జవ్వనము.

చంద్రు— నీవేమనినను నేనంగీకరింపజాలను.

తార— చ॥ సరసుడనీమనంబునకె సమ్మతిగావలెనంచునింత నే
పరసితి యాంచియాంచియింక నంగజసాయకకీలికీలచే
నరనిమిషంబునోర్వ నధరామృతమానగ నిమ్ముకానిచో
దెరవనుజంపినట్టికొలదీరకతాఁకు సుమీ మనోహరా॥

మనోనాయకా మారుమాట చెప్పవలదు (అని కౌగలించుకొనును)

చంద్రు— (తెల్లబోవుచున్నాడు) (తెరపడును)

3వ రంగము.

ఉద్యానవనము.

—:o:—

(తార, చంద్రుడు భుజములపైచేతులువేసికొని ప్రవేశింతురు)

తార— మనోహరా! ఈమాధవీలతను చూచితివా! ప్రియులొకరినొకరు తనివిదీర కౌగలించుకొనునట్లే తమాలవృక్షము నాలింగనముజేసి కొనుచున్నది.

చంద్రు— దానికేమిగాని యారాయంచల జూడుము. మందగమనముచే

మరాళనామమును సార్థకపరచుకొనుచున్నవి. ఆపైనజూడు నొక రాయంచ తనభర్తనువదలి మరియొక పురుషరాయంచవాతినుండి దొంగతనముగా మృణాళములను తీసికొని కొరుకుచున్నది.

తార— అదికూడ భర్తభయముచేతనేకదా! భర్తకనుమరపించియట్లుచేయుట. ఇప్పుడారాయంచయేమిచేయునో చూడవలసినదే. (చంద్రుని తనివిదీరముద్దు గొనుచున్నది).

చంద్రు— చూడు! చూడు! భర్తయంచ తనభార్యను చీవాట్లుపెట్టుటకో యనునట్లు దానిని కనుగొని దూరముగా తీసుకొనిపోవుచున్నది.

తార— అవును. స్త్రీలుభర్తల యడుగులకు మడుగులొత్తవలెనుగదా!

చంద్రు— గాని నాకీయంచల స్థితినిబట్టిచూడ మనకు త్వరలోనే వియోగముకలుగునని భయమగుచున్నది.

తార— ప్రాణేశ్వరా! పురుషుడవైన నీవేభయపడెదవేల? ఈ శకునములతో మనకేల? మిగులయాలసితివిగాబోలు. గృహాంతరభాగమున కేగుదమురమ్ము.

(నిష్క్రమించుచున్నారు)

సుజ్ఞానోదయము

చతుర్థాంకము.

1 రంగము. బృహస్పతిగృహము.

(ప్రవేశము బృహస్పతి, తార)

తార—(భర్తకువిసరుచు)నాథా! ఇంద్రునిక్రతువు సానుకూలముగ నెరవేర్చితిరా? మార్గంబున శ్రమంబులేక క్షేమముగ నుంటిరా? నన్నువిడిచియున్నాళ్ళుండుటకు మీకెట్లుతోచినది? అవును. గాకేమి? స్వర్గపట్టణము "వారవధూటి పటలీసంవృతము,, యనిగదా కలవిచ్చియుంటిరి. (నవ్వి)ఇంద్రుడు మిమ్ము బహూకరించెనా? మీ యుదంతంబంతయు సా[illegible]యుగా వెరింగెరవ[illegible]

బృహ—(నవ్వి) బోటీ! నీకీసందేహ మేల?

మ॥ క్రతువాయెక్ సుఖముంటి హాసవునిసత్కారంబు గైకొంటి దే।
క్షతు లత్యుత్తమ రత్నభూషణ ధనవ్రాతంబులర్పించి తా।
స్నతి నొక్కంట గొఅంతలేదచట చానా నామదిన్నీదు సం।
గతిలేకుండుట లొక్కటేకొదువ యోగక్షేమమే నీకిటన్ ॥

చంద్రు—(ప్రవేశించి) గురువర్యా! నమస్కారము (సాష్టాంగపడుచున్నాడు.)

బృహ—కుమారా! కళ్యాణమగుగాక! లెమ్ము!

తార—(తనలో) అయినకళ్యాణమేమో యీవరకేయైనది.

చంద్రు—(లేచుచున్నాడు)

బృహ—కుమారా! సేమంబె? పాఠములుచింతన చేయుచుంటివా? తార నిన్ను ప్రేమించి పోషించుచుండెనా? అగ్నిహోత్రములయందప్రమత్తుడవై మెలంగుచుంటివా? సహపాఠులకు పాఠములుచెప్పుచుందువా?

చంద్రు—గురువర్యా! అన్నిటియందును యప్రమత్తుండనై, యింటమీరులేని లోటులేకుండ, గురుభార్యాయాజ్ఞను మీరక కార్యంబులనిర్వర్తించుచుంటిని. తమభార్యనన్ను ప్రేమించిపోషించుచునే యుండెను.

తార—(కన్నుగీటుచున్నది.)

చంద్రు—(పళ్ళుబిగించి వద్దని సంజ్ఞచేయుచున్నాడు.)

బృహ—మంచిది. నీవుబోయి హోమద్రవ్యముల సిద్ధపరుచుము.

చంద్రు—(నిష్క్రమించుచున్నాడు.)

తార—నేబోయి స్నానమునకు సిద్ధము చేసెదను. (నిష్క్రమించుచున్నది.)

బృహ—(తనలో) వీరిచేష్ట లనుమానాస్పదములుగా నున్నవి. అయినేను బరికించెదగాక! (నిష్క్రమించుచున్నాడు.)

———:o:———

2న రంగము.

———:o:———

బృహస్పతి గృహాంతర్భాగము.

———o———

(తారప్రవేశము.)

తార—అబ్బబ్బ! మద్భర్త వచ్చినది మొదలు చంద్రుని చేతులార కౌగలించనయిన వీలుగాకయున్నది. ఇప్పుడీదారిని యాతండు రావచ్చును. ఒకసారిస్పర్శసుఖ మనుభవింతునుగాక!

చంద్రు—(వెనుకనుండి ప్రవేశించి తారకండ్లుమూసి) మనోహారీ! నా పేరు చెప్పుకొనుము.

తార—(వదిలించుకొని) వెర్రివాడా! (యనికౌగలించుకొని) నీకంఠధ్వనియే నీపేరు చెప్పునుసుమా! అబ్బ! ఎన్నిదినములకోయి, యిట్లుతిరిగి నిన్ను కౌగలించుకొన గలిగితిని.

చంద్రు—సఖీ! ఇక నేబోవలెను.

తార—ప్రియా! (గట్టిగా కౌగలించుకొని) వెళ్లుము.

చంద్రు—(నవ్వుచు) నీప్రేమాపాశముల చేతనే నామనస్సునుకట్టియుంచి, యిప్పుడు బాహులతల చే బంధించి పొమ్మనుచుంటివా? నిన్నువదిలించుకొనలేనా?.

(తెరలోధ్వని)

చంద్రు—అరుగో! గురువుగారు! (అనిబెదరించును)

తార—(విడువకనే) మనోహరా! ఈటక్కులు నేనెరుగనివికావుగాని, నీవు మిక్కిలిసుకుమారివి. నీశరీరము నామోటు చేతులమధ్య పడియెటుల నలిగి కందినదియో చూడుము. విడువనా?.

చంద్రు—సుకుమారుడననకుము. బలహీనుడననుము.

తార—యెందువలన?

చంద్రు—అబలల చేతులలోజిక్కి, వారికౌగలింతలను తప్పించుకొనలేకపోవుటవలన.

బృహ—(వీరికివెనుకగా ప్రవేశించి, వీరినిచూచి) అరె! దుర్భాగ్యము! (తలపంకించి వెనుకకుబోవుచు తనలో) ఇచ్చటనుండి వీరిసంభాషణ వినవలెను.

తార—(చంద్రునిముద్దుబెట్టుకొని) అట్లయినవదలుచున్నాను. పొమ్ము.

బృహ—(తనలో) వీరినియధోగతి పాలగునట్లు శపింతునా? ఈదండముచే వీరిశిరస్సుల వ్రక్కలు చేయుదునా? అయ్యో! స్త్రీహత్యయగును.

చంద్రు—(నవ్వి) చంద్రవదనా! పోయివచ్చెద దయ్యుయుండుము. (అనితా
రనుముద్దుపెట్టుకుని తారతో నిష్క్రమించును.)

బృహ—(ప్రవేశించికోపముతో) ఆహాహా! యుగమహాత్మ్యము! వీరికితగిన
ప్రాయశ్చిత్తమును చేయుదునుగాక! (అనినిష్క్రమించుచున్నాడు.)

3వ రంగము.

(గృహాంతర్భాగము నందలి పడకటిల్లు)

(తార, బృహస్పతి, ప్రవేశము.)

తార— నాథ! ఏమి యింతకోపముతో నుంటిరి.

బృహ— (కోపముతో)

ఉ॥ ఓసియిదేమి యీనడత యెప్పుడు సాధ్వివటంచు నమ్మితిన్
మోసమువచ్చె వీనివతి మూర్ఖుని శిష్యుడటంచు నెంచితిన్
వాసవ ముఖ్యసర్వ సురసన్నుత చర్యుడనై చరించునావాసియు
నన్నెయుం దొలగి వచ్చెను దుర్యశ మేమి చెప్పుదున్ ॥

తార— అట్లనుచుంటిరేమి?

బృహ— ఛీ! ఊరకొనుము.

క॥ పెద్దలు [illegible]
[illegible]

ముద్దియయేమని చెప్పుదు
పెద్దతనము బోయె బుద్ధి పెడతలబట్టెన్ ॥

తార— ఇప్పుడేమి వచ్చినదినాథా? కిట్టనివార లేమయిన చెప్పిరా
యేమి?

బృహ— (వినకయే)

ఉ॥ శివశివ యెంతపాతకము సేయగ నొగ్గెనుసిగ్గుమాలి పే
ద్దవిరళభక్తి మైజనని యంచని యెన్నుచు దండ్రియంచు న
న్నవిరతముప్భజించి నిఖిలాగముల్చదివిట్లుచేసెనే
యువిదలనమ్మలే పురుషులుర్వి నవిశ్వసనీయు లెన్నగన్ ॥
అరెరె! చంద్ర! మూఢాత్మ! ఎంతపనిజేసితివిరా!

తార— (తనలో). ఈయన యిది యెట్లుగ్రహించి యుండున్నో. (ప్రకా
శముగా). చంద్రుడు! బహుబుద్ధిమంతుడే. ఆతడేమైన చేసెనని
యెవరైనా చెప్పిరాయేమి?

బృహ— ఛీ! పాపాత్మురాలా! ఎంతకైన తగినదానవే! ఛీ నీ బతుకేల?
కాల్పనా! అయ్యో! నిన్ననవలసినదేమి?

చ॥ నిలకడ సున్న వానినహి సేస్త్రము నాస్తి భయంబు లేదు చంచల
హృదయుల్ దురాత్మకుల సత్యలు కాంతల ద్రాంత లింతయున్
దెలియక నాన్యపాలకులు నిగ్రహ మొప్పగ పోతుటీగలయున్
బొలయగనియ్య రంతిపురి పుత్రులనైనను నమ్మరంతయున్ ॥

తార— (తలవంచుకొని) మీమాటలు నాకర్థమగుట లేదు.

బృహ— ఛీ! ఛీ! (అని తన్నబోవుచున్నాడు.)

తార— (తనలో) ఏమిచేయుదున్నో.

బృహ— ఓసి! మానిని! కాదు! కాదు — మద్హృదయ బడబాలినీ!

గీ॥ తెరవమీశీలమెల్లను దివ్యదృష్టి
జూచినాడను నీవింక దాచవలదు.
నీవె చెనకితివో లేక నిన్నువాడె
చెనకెనో తెల్పు దెలిసి శిక్షింతునిపుడ॥

తార— (ఏడ్చుచు) నాథా!

సీ॥ ఏమని యుత్తరం బీనియ్య గలదాన నెందునదీరు మీసందియంబు।
ఇంక నాపయి దయయెట్లు గల్గునుమీకు పైదికయున్న నాజన్మమేల।
పాపపుదైవంబు బాపెనో మనలను తలనువ్రాసిన వ్రాలు తప్పదింక।
దప్పొనర్చిన వారి దండింతు నంటిరి తప్పొనర్పనివారు ధరణిగలరె।

గీ॥ యబ్జభవు కూతురైన యహల్య మొదలు । సేర మొనరించెననిచో
నేర్చినదువ । నొక్కరి తరమానె మగవారి లోర్వ్వబలయు । కానిచో
నట్టివగుపాటు గాదె మీకు॥ (అని కాళ్లపైబడి బోరుబోరున నేడ్చుచున్నది.)

బృహ— (కాలితోవిదలించి) పాపాత్మురాలా! నన్నంటకుము.

తార— (క్రిందపడి మూర్ఛిల్లును.)

బృహ— (తనలో) నేనేమిచేయుదును. ఏమిచేయుదునని యోచించనేల? అరే దురాత్మ! చంద్ర! గురుద్రోహి!
"కళంక యుక్తుండవై చిరకాల మపకీర్తిని బొందెదవు గాక!"
కానిమ్ము! వినినింతటితో వదలివేసెదను. ఈదుర్మార్గురాలిని శిక్షింపక యూరకొనినచో నేనుమిక్కిలి నిందార్హుడ నగుదును, (భార్య నుద్దేశించి)
"ఓసి! దుర్మార్గురాల! నీకుబుట్టు సంతానము యిరుగు పొరుగులేక బహుయోజనముల దూరమున పడియుండను గాక." (నిష్క్ర.)
(తారక్రింద నే పడియుండును) అవనికపడును.

చతుర్థాంకము.

4వ రంగము. బృహస్పతిగృహము.

—:o:—

(తారప్రవేశము.)

తార— మద్భర్త మాకు శాపంబులనిచ్చిన నిచ్చెగాక! చంద్రుని బిలచి "నీచదువులు పూర్తిగ సాగినవి. యికతలిదండ్రుల చూడ బొమ్ము" యని యాతని యిరటినుంచి యేలవెడల గొట్టవలెను. అయ్యో! వాని రూపము నాకన్నుల యెదుట కట్టినట్లున్నది! అబ్బబ్బా!

ఉ॥ చేరల కెచ్చు కన్నుగవ చెక్కుల యందము చెప్పశక్యమా
బారలగొల్వ నౌనురము బాహులు జానులు మీఱునూదిబం
గారు కవుఁ బ్రవాళములు గైకొన పంక్తులు లోకమందుఁ దే
దారసికత్వ నూగుణము లారతి చాతురి వానికేతగున్.

నా కంతు సామ్రాజ్య పదవి యందు యిరుగుపొరు గమ్మలక్కలు కన్నెఱ్ఱబాఱునట్లు సుఖించితిని. నేను వారినిత్తృణీకరించుచు నేరుచుందునే! ఆనాయానందము, నారాణి పదవియు, నేయేటపడి పోయెను! ఉస్సు! అబ్బ!

ఉ॥ భామల జాతిచేష్టిత విభావములెల్ల నెఱుంగు కామసం
గ్రామకిరీటియైన విట రాయడు మోహమునమూర్తి యెంతయున్
నామది చల్లజేయు ప్రియనాథుడు నన్నెడ బాసెనయ్యయో
యీమగడేల యీసదన మేటికి తక్కిన వేమి యేటికిన్॥

ఇంత సంపద నాకు గలిగె గదా యనియువ్విళులూరుచుంటిని
దీనికియెంతప్రియత్నము యెంతయోపిక యవలంభించితిని.

ఉ॥ కోరిక కొన్నినాళ్లుమది కొంకు దొఱంగక కొన్నినాళ్లుచే
కూరక కొన్నినాళ్లు జనకూర్మివిటుండొక డబ్బెనబ్బినన్
వారక పేరు లేని ప్రీతి బంధము పెన్మిటినంచు వచ్చినా
దారక పోరి బాపెనకటా మగ నాలయిపుట్ట జెల్లునే॥

వానిని దలచిన కొలది దుఃఖము హెచ్చగుచున్నది.

సీ॥ అలయించు నొకవేళ బొలయల్కచిక్కుల సొలయించునొకవేళ
సొగసువగల
గరగించు నొకవేళగళల యింపుల లంటి మఱగించునొకవేళ మెఱుం
గుమోవి
బలికించునొకవేళ బావురాపల్కులు కులికించునొకవేళ గొసరినవ్వి
యానించు నొక వేళ నరిది మోమున మోముబూనించు నొకవేళబు
రుషరతికి

గీ॥ జిగురు విలుకాని నైన నాసొగసు కాని
యొప్పలేదన్న మదిముది దప్పినట్టి
యీమగండేడ నేడేడ యేడ కేడ
నేటికి పోరు వీని పొందెవతె గోరు॥

ఇప్పుడు దుఃఖించిన లాభ మేమి?

ఉ॥ ఆడికలైన నేమి మగడారడి బెట్టిన నేమి చుట్టముల్
వాడక యున్న నేమి సరివారలు నవ్విన నేమి కాపురం

బూడిన నేమి నాదగు ప్రియుండిలు బాసి,చనంగ నేనునున్
దోడని పోవనైతి మదిదోచక పోయె నికేమి సేయుదున్॥

ఈ మదనబాధకు మందేమున్నది. ఓయీ మదనా! చంద్రుని సన్నిధినినిన్ను మరచియుంటినని నీ చెలికాడయిన యాతని పరోక్షమందు నన్ను బాధించుచుంటివి. నీమిత్రునితో యీసంగతులు చెప్పెదనని భయమైనలేదా! అదిగాక యెప్పుడునుయబలలతో నేగదానీయుద్ధము! అనంగా! ఛీ! క్రూరాత్మా! నీవెవ్వడవురా నాజోలికిరాను. నేను చంద్రుని ప్రియాంగననురా! ఛీ! పొమ్ము చేతనైన నీబాణపరంపరల యాతనిపై ప్రయోగించి యాతనితోడి తెమ్ము. నిన్నుబహూకరించెదను. అయ్యో! ఈతడతనిని బాధించునుకాబోలు.

9770

గీ. ఏకరణినైన వానితో నెనయుటొకటి
కానిచో మేనిపై నాసమానుటొకటి
యింతయే కాకమగడంచు నితని మొగము
జూచి సైరింపలేను త్రిశుద్ధిగాను॥

గాక నే చేయునదేమున్నది?

గీ॥ మిగిలియున్నది యొకదారి మేనుదొరగి
పతిని దిక్కుండలంబున బడయుటొకటె
దానికీదారి యాదారి తడయ నేల
నడిమిగోదారి తక్క నన్యంబులేదు॥

ఇదిగో గోదావరిలో దుముకుచున్నాను.

(అని మూర్ఛపోవుచున్నది.)

(బాలయోగిని ప్రవేశము)

బాల—(తారనులేపును)

తార— (లేచి యోగినిని కౌగిలించుకొని విచారించును)

బాల— తారా! నీవిట్లు మూర్ఛబొంద కారణంబేమి? ఇంతదుఃఖము నీకు కలుగుటకు గతంబేమి? ప్రియసఖినగు నాతో చెప్పుటకు నీసందేహ మేమమ్మా!

తార— (ఊరకొనును)

బాల— నాకు తెలియక కాదుగాని నేనుపూర్వపు పద్మావతినిగాను గనుకను యోగినిమత మవలంభించుటచేతను, ప్రాపంచిక విషయములన్నియు విడచితిని. అయినను నీవు చెలికత్తె వగుటచే నీదుఃఖము బాపతగిన ప్రయత్నముచేసెద. నీ మనోగతం బెరిగింపుమమ్మా! ఇతరులు కోర కుండ మేమే పనియు చేయరాదు.

తార— సఖీ! నీకు తెలియని దేమిగలదు. నా ప్రాణములతో నాబొందెను జేర్పుము.

ఉ॥ నీవెఱింగి యుందుదువు నేనును జంద్రుడు నేస్తమాటయున్
బూవునుదావియున్ వలెను బొందుగవాడును నేనునుండుటల్
నావిధి పెన్నిధైయిపుడు నన్నునువానిని బాపెనేనికన్
భావజకేళికేళిల క్షణమాత్రము శౌర్వఁగజాల గోమలీ॥

వానివిషయమై నేనిజముగా మోసపోతిని. సౌఖ్యములు క్షణభంగుర ములనియు, పోగనాలను నా యాటలెల్ల కాలము సాగవనియు నెంచలేకపోతిని. గంపెడాసతో పెంచిన యీప్రణయలత పుష్ప ములను మనసుదీర కోసికొనలేక వెర్రినయితిని.

సీ॥ తడవుచూచిన దృష్టి దాపునందనివాని
సొగసెల్ల దప్పక జూడవెఱతు
మొనగుబ్బలదిమి క్రుమ్మిన గందుననివాని
లేతమేనును కౌగలింపవెఱతు
దొడిబడ నమృతంబు దొలుకునంచనివాని
నునుమోవి గట్టిగా నొక్క వెఱతు
జెమటచే జెలువంచు చిందునంచనివాని
నెనయుచో గసిదీఱ బెనగవెఱతు॥

గీ॥ గానియొకనాడు నావన్నె కానిగాంచి
కదిసి తనివార బిగ్గన గౌగలించి
నునుఁబెదవి నొక్కి రతికేళి బెనఁగిసొక్కి
యేలుకొనలేక నీరీతి బేలనైతి॥

నా యాకారమును జూడుము. బొందిముచ్చటను ప్రాణములుచంద్రు నికడను యున్నవి.

ఉ॥ అన్నము నిద్రయుం జెరుగ నశ్రుజలంబులు నిల్వఁజాల మేన్
సన్నగిలెందిటంబుచనెఁ జాలవిరాళియుం మీఱె నేమియున్
గన్నులకింపుగాదు త్రిజగంబులు లేననునట్లు దోచెమో
హోన్నతి మేనఁ బ్రాణములు నున్నవొ లేవొ యెఱుంగనంగనా॥

సఖీ! వేయిమాటలేల నన్ను గాపాడ యావిధాత నిన్నిటుకుంబంపె!
నన్నునీ కడుపునగన్న బిడ్డగా నెంచి (పాదములపై వ్రాలి)

శా॥ ఏవంకంజనెనో మదీయదయితుం డెచ్చోట నున్నాడొ నే
నేవెంటన్ బ్రియుమోముగాంతు నిఁక నే నెవ్వారితో దెల్పుదు
న్నీ తవ్యాజ పరోపకారవు గనే నెమ్మి నన్నుం బ్రోవవే
పోవేవానికి నావెత న్దెలుపవే పుణ్యంబు నీకయ్యెడున్ ॥

బాల— సఖీ! నీవింతగా వేడుకొనవలెనా! నీన్నీ దినాంతమునకు మున్న నీ కాంతునిచెంత నుంచెద. చింతింపకుము. నేనిదె బోయివచ్చెద.

(ఇద్దఱు నిష్క్రమణ)

5 రంగము-కాననము

—:o:—

చంద్రుడు ప్రవేశము.

చంద్రు— ఉ॥ ఆతటితాత వేసినటు లాతడు పొమ్మని వీడనాడగా
వాతరలాక్షి చిప్పిలెడు నశ్రుల నెప్పళ నప్పళించుచున్
దాఁదలు పోరనిల్వనయ నమ్ముల నేపయనమ్ము దెల్పసం
జాతవిషాదరాై యనుపజాలని చందము లెంచగూడునే॥

ఇంతకు వాడి బుద్ధి పొరబాటు.

ఉ॥ పొమ్మని నంతరాదగునె బుద్ధికి మోసమువచ్చెనప్పుడే
కొమ్మను వెంటబెట్టుకొని కొంకకవచ్చితి నేని నన్నుదా
నమ్మని యేమిచేయునొక డడ్డమెయేనటు జేయ మిన్నదా
ముష్కరమైనకంతువిరి ములుకులకు న్దన వొప్పగించెదన్ ॥

దాని నేమని వర్ణించువాడను.

క॥ తారలఁ గెలుచును నఖరుచి
తారల తరళాక్షి రూప తారుణ్యములం
దారం జేయును మనసిజు
దారం జగిమోవి పంచదారం గేరున్ ॥

మరియు.

శా॥ ఆమోమందము నాకనుంగవబెడం గామోవి సింగారమా
గోమున్జన్నవగబ్బి యాగొనబునిగ్గు ల్మీరునూగారుసొ
రామించు న్దొడజగ్గులో నడల యొయ్యారంబు లయ్యారయా
భామారత్నముఁ జూచి చూడవలెనా పద్మాక్షి నింకొక్కతెన్ ॥

(తెరలో "కోకో" యని పికముకూయును.)

చంద్రు— (ఆలకించి యదరిపడి) అంతమాత్రమున కీవెరి యేమియందువా?

ఉ॥ చక్కదనాలకేమి రుచిసంపద చిత్తరు బొమ్మయుం గదున్
జక్కనగాదె యంత నెఱజాణతనం బొకచోటగానగా
మక్కువలోకమందె నహి మాటలపోఁడిమి దానికేతగున్
దక్కిన భామినీమణులు దానికతాంశము బోలనేర్తురే॥

ఇపుడేమందువు? ఇదివిని పారిపోవుచుంటివా? అవును. దాసిమాటల ముందర నీవొక లెక్కయా? పోనిమ్ము! పొమ్ము! మాపీడవదిలినది.

సీ॥ బటువుగుబ్బల నొత్తి పక్కకుహత్తి నాహాసుచెల్లించిన యందగత్తె
కొనగోరునాటించి కూర్మిపాటించినా తమకంబుగెరలించు తలిరుబో
వాతెరపాలిచ్చి వగలదేలించినా వలపులీడేర్చిన వన్నెలాడి [డి
పావురావగబల్కి పైకొనికుల్కినా ముచ్చటల్సమకూర్చు ముద్దు
గుమ్మ

గీ॥ మక్కువ నెసంగి కోరికినమడుపొసంగి
గారవించిన కొమ్మ బంగారుబొమ్మ
ననవిలుతు విద్యలకు నొజ్జ నాదుపజ్జ
కెన్నటికిజేరు నావంత లెప్పుడుదీరు॥

(ఆలోచించి తలపంకించి)

చ॥ ఎసగిన నెయ్యపున్గినుక నెంతయుమోడి ముసుంగువెట్టియా
కుసుమ సుగంధియున్నపుడు కొంకుచు నే జెయిదాఁచ
నిద్రచేగసరినయట్లు మత్కరము గబ్బిచనుంగవ పైకిఁదార్చిమై
నుసులుచు నీవిజార్చిన మనోహర లీలల నెన్నశక్యమే॥

(మల్లెపూవులు రాలును. ఉలికిపడును)

చ॥ మలయజగంధి దాశిరసు మజ్జనమై తెలిపల్వయొంటి కొం
గెలమిధరించి రైక ధరియింపకయే కురులార్చుచున్న నే
నలమిని కౌగలించుకొన నాహరిమధ్య యనంగసంగరా
కలనబెనంగినట్టి రతికౌశల మున్మదిలోదలంచెదన్॥

ఏమి నావెర్రి? ఇక నీసంగతి మరచిపోయెదను (ఆలోచించి) ప్రాణసమగు నెచ్చెలీ!

ఉ॥ నింతువువాదుకోర్కి గమనింతువు కేళికహర్నిశంబునా
నింతువు రొమ్ముగుబ్బల దనింతువు పౌరుషకేళిచేత బూ
నింతువు తోనెకేళికి గణింతువు నాదుగుణంబు లెల్లెడన్
గాంతలలోననీవు సరిగానజగాన నగాన తస్తనీ॥

(ఇటునటుతిరిగి యొకచో చతికిలబడును.)

(బాలయోగిని ప్రవేశించును.)

బాల—(తనలో) ఇతడేదియో మాట్లాడుచున్నాడు. ఇచ్చట పొదచాటు ననుండి వినుచుందును.

చంద్రు— (మేయుచున్న లేడి నుద్దేశించి) చెలీ!

చ॥ విరహదవాలంబునను వేగుచునన్నమటంచు నిద్రయం
చెరుగక నేనుజాలిఁబడ నేమనిపల్కవిదేమియల్కనీ
సరసతఁ గంటినీబిగువు చన్నులకైవడి నీదుచిత్తముల్
హరిహరియింతయేల కఠినత్వముబూనెను మానినీమణీ॥

నాప్రేమ నీవెరుగనిది కాదుగద. (విచారముతో) నేనుచేయుపనుల యందేమయిన లోటుకలిగి నన్నువిడనాడితివా? అదియె యదార్థ మయిన నేబ్రతుకగలనా? (తొందరగాలేచి యొక మాధవీలత కేసి చేతులఁజాచి)

(విచారముతో) బాలా! నేతాళజాలనే! అబ్బబ్బ!

(ఆకాశమువంక జూచి)

ఓరి మదనా! నామీద దయలేకపోయినపో! నేలేనితరి నాచెలిని బాధల పెట్టగలవు. జాగ్రత! (వినుట నభినయించి) నామాట విననందువా?

శా॥ ఏరామారుడతల్లి వంకయని నీకెంతేనియుఁ లేదుగా
రారావుల్నను జేయనాయమగునా రాజత్కృపాశాలియా
శ్రీరామా హృదయేశుఁడాఘనునకేరీతిఁ దగఁ బుట్టితో
క్షీరాంబోనిధికిఁ హాలాహలము మాడ్కిఁ బాంథవిధ్వంసకా॥

ఓరీ దురాత్మా!

చ॥ బలిమి వియోగవర్గముల బాధలఁబెట్టెదు నిర్దయాత్మ నీ
దళములు చెట్లపాలయి శతాంగమరూపకమై శిలీముఖం
బులు కడువాఁడి హేయమయి పూనిన యిక్షుశరాసనంబుని
ష్ఫలమయి పోయినంగద శుభంబగు ధారుణికెల్ల మన్మథా॥

నీతోనేలరా!

బాల—(తనలో) అబ్బ! ఇతడామెకంటె నెక్కుడు కృశించుచున్నాడు!

చంద్రు—సీ॥ పొదలుపైమెదలు తుమ్మెదలార మీ ధాళ
చెలికటాక్షు మొకింత కలుగుదాక
గములుగాడెములు కీరములార మీజోళ
హరిమధ్యచేరి మాట్లాడు దాక

పగలచేపొగలు సంపెగలార మీకాక
మృగనేత్రి యంగీకరించుదాక
సిరులచేవరలు తామరలార మీవీక
శుకవాణి మొగమెత్తి చూచుదాక
నవము నవముగ మెరయుపల్లవములార
ప్రబలుమీరేఖకాంతచే పట్టుదాక
తగదు చలమిక దైవమే చారినైన
తలపులీడేర్చగానేర్చు దరుణిగూర్చు॥

(తెరలో తుమ్మెదల ధ్వని)

చంద్రు— (మూర్ఛబోవును)

బాల— (ప్రవేశించి) ఆహా! ఏమి వీరి పరస్పరానురాగము. వీరే న్యాయమయిన దంపతులయినచో యెట్లుండునో? ఇట్టిదంపతుల నొనగూర్చి చేసిన వివాహములే వివాహములు. వీనిం తారకడకు జేర్చెద గాక! (అని యోగబలిమిచే చంద్రునితో యాకాశ మార్గమున నిష్క్రమించుచున్నది.)

సుజ్ఞానోదయము

పంచమాంకము.

1. రంగము. ప్రతిష్ఠానపురము.

(తార, చంద్రుడు, యొండొరుల కౌగలించుకొని ప్రవేశము.)

తార— మనోహరా! నేటికి మనకోర్కెలు పూర్తిగా తీర్చు కొనుట కద నుకలిగినది. నీవంటినవ యౌవనసుందరాంగుని పెండ్లియాడినవనితయే (ముద్దుబెట్టుకొని) కడుభాగ్యశాలి. నిన్ను చేపట్టుటచేతనే గదా నాసర్వస్వము గోలుపోయినట్లే యని నీతో యిట కేతెంచితిని. గురుండీ సరికి లేచి, పాన్పుపైనన్నుగానక వెదుకు చుండును కాబోలు.

(తెరలో [illegible] యును)

చంద్రు— సఖీ! ఆతని గొడవతో [illegible] గాని- నీవు వచ్చు వరకును యాపడకటింటి కడమల్లె పందిరి వద్ద నేను నిమిష మొకయుగముగా గడిపితిని. బాలయోగిని నన్నక్కడ విడిచి నప్పుడు, నీవుత్వర

లోనే వచ్చెదవని చెప్పెను. ఆమెనన్ను మూర్ఛనుంచి తేర్చి, మిక్కిలి శ్రమ తీసుకొనెను. మూర్ఛనుండి తేరుటతోనే యామె సౌందర్యముజూచి, నీవేయామె వంటి సన్యాసిని వేషమువేసి కొని వచ్చితివనుకొని, యామెను కౌగ— (సిగ్గుపడుచున్నాడు.)

తార— ప్రియా! చెప్పుము. ప్రమాదమునకు తప్పేమి?

చంద్రు—కౌగలించుకొన బోయితిని. ఆమెపరుగెత్త సాగెను. ఆమెనువెంటాడించి, తుదకు యామెవలననే, నీవే యామెనుపంపితివని విని,నమ్మజాలక,తుదకునమ్మివచ్చితిని. నీవుయాలస్యముచేసిరాకుండ యుండినప్పుడు,యోగినినన్ను భ్రమపెట్టెనని యూహించి వెడలిపోవ ప్రయత్నించుచుండగా నీవునువచ్చితివి.

తార—పనులన్నియు త్వరలోనే చక్కబెట్టుకొని భర్తను నిద్రబుచ్చి వచ్చుసరికావేళ యైనది. యోగినిచేసిన యుపకారమునకు కృతజ్ఞతా వందనములనయిన చెప్ప తిన్నగా వీలుకలుగలేదు. అప్పటికిని-శిష్య బృంధమును త్వరలోనే పంపివేసి, చరచర వంటచేసి, మధ్య నీవీపాటికి వచ్చియుందువని యనుకొనుచు, ముగించివచ్చితిని. ఈ యపచారము సహించవేడెదను.

చంద్రు—ఇంతమాత్రమునకు నన్ను వేడుకొనవలయునా? చూడు. ఆమల్లె పందిరివద్ద

చ॥ అనుగతహారవల్లి ప్రచుర [illegible]పరిచుంబిత దంతవాస[illegible]
త్యనుపమ మోహ[illegible] [illegible]కాంకుర [illegible]నిమీలితేక్షణం

ఖనవరతస్ఫురన్మణిత మత్యనురాగ నిరస్త నీవి బం
ధనమగుచుఁ జెలంగెఁగడు తద్రతిసౌఖ్య రసాతిభూతియై॥

కాని యీసాహసకార్య మూరకపోనేరదు.

తార— ఏమగును?

చంద్రు—నీ భర్త పోయి మహేంద్రునితో—

తార— నాభర్త నాకౌగిట నేయుండ నెట్లేగును?

చంద్రు—గురుండని నాయభిప్రాయము.

తార—ఊఁ! గురుండు—?

చంద్రు— మహేంద్రునితోఁ జెప్పి నాపైదాడి వెడలునట్లు చేయునని యెంచెదను.

తార—దాడివెడలిన మీరేనా పరాక్రమము లేనివారు! అదిగాక నా యిష్టమయి నే వచ్చిన యీ తప్పునకు దాడివెడలుట యందర్థమేమి యున్నది. దాడివెడలి మిమ్మునోడించి నన్నుఁ దీసుకొనిపోయి, నా యీపాడుశరీరమును బాధలపెట్టిన పెట్టగలడుగాని — ఆ యింద్రుడు నా మనస్సును స్వాధీనముచేసికొని, బృహస్పతిపై నా కనురాగము గూడ గలిగింప గలుగునా?

చంద్రు—ప్రియసఖి!ఏమినీవెఱ్ఱి! చంద్రుడు తనముద్దులగుమ్మ నితరులకు వదలి బాధలుపెట్టమని చూచుచునూరకుండు వాడనియే భయపడుచుంటివా? ఇంద్రుడు రానీ గింద్రుడురానీ! నామేనఁబ్రాణములుండు నంతవరకు నీపై పోటుటీగనైన వ్రాలనిత్తునా?

తార—తమపరాక్రమము నేనెరుగనిదిగాదు(చంద్రునికురులనుసరిచేయును) అయినను పదిమందిలో సబబు, న్యాయము, యనిగాదూ, యేడ్చెదరు!

చంద్రు—సబబులకేమిలే? ఒకనిభార్యను మరియొకడు పొందుట యన్యాయమైనచో, యట్టిభార్యనుమరల స్వీకరించుట యవమానముకాదా?

తార—ఈచర్చతోమనకేల? యుద్యానవనమునకు బోవుదమా?

చంద్రు—మంచిది! చక్కగాజ్ఞాపకము జేసితివి. (ఇద్దరునిష్క్రమించెదరు.)

2. రంగము. అమరావతినగరము.

(ఇంద్రుడు. బృహస్పతి ప్రవేశము.)

ఇంద్రు—గురువర్యా! తమరుశలవిచ్చినది నిక్కమే: చంద్రుడుకిరాతకృత్యమును జేసెను.

బృహ—దీనికికారణము నామంచితనముగాని వేరొండుగాదు.

ఇంద్రు—మొదటయింటనుండి పోయినవాడు తిరిగియెట్లువచ్చెను?

బృహ—అదినాకేమి తెలియును?

ఇంద్రు—ఇతడుప్రస్తుతమేమి సమాధానము చెప్పునో?

బృహ—దొంగతనము చేసినవాడు, చేసితినని యొప్పుకొనునా? ఇందు తానేమియు నెరుగననియు, మద్భార్యయేదీనికంతకు ప్రోత్సాహకర్త యనియు, లేనిపోని కూతలుకూయుటకు మొదలుపెట్టును.

ఇంద్రు—ఇప్పుడు మనమీమూర్ఖుని శిక్షించుటయెట్లు? యనునంశముమిక్కిలి విచారణీయము. అయినను మనమీ విషయమై, మంత్రివర్గముతో యాలోచించుట యుత్తమము. ఆలోచనకేమున్నది? ఒకసారి యీతనికి ప్రాయశ్చిత్తము చేయవలసినదే!

(ఇద్దరు నిష్క్రమించుచున్నారు)

3. రంగము. ప్రతిష్ఠానపుర ప్రాంతమునందలి బయలు.

(ఇంద్రుడుప్రవేశము.)

ఇంద్రు—(తనలో) రాజనీతికి వ్యతిరేకమనియెంచి ముందు దండోపాయమునకు దిగకుండ, దూతనుపంపగా, కానిపనిచేసినదేగాక, యందరిని దూలనాడ మొదలుబెట్టెనట? ప్రస్తుతమువీనితో యుద్ధముతప్పనట్లు తోచుచున్నది. ఈయదనుజాధి శుక్రాచార్యుడును, మాపైకి కలహమునకు, దనుజులనుకూడ, చంద్రునకుసహాయముపంపి, తనసహజ వైరమును, వెలిబుచ్చనున్నాడని కర్ణాకర్ణిగ దెలిసినది. కానున్నది కాకమానదు. త్రిలోకనాధుడనగు నాకీభయమేల? జారత్వముదోషము. అందు గురుద్రోహముఘోరము. ఘోరమననేలమిక్కిలిఘోరము. ఇట్టివానిని శిక్షింపకున్న నాత్రిలోకాధిపత్యమెందుకు?

(తెరలో)

ఏమేమి?తులువా! నీత్రిలోకాధిపత్యమెందుకు? గౌతమునియింట కోడియైకూయుటకు! జారత్వదోషము లేకుండచేయుటకు కంకణము కట్టుకొంటివి గాబోలును! ఓరియింద్రా! ఓరోరి వరుణ కుబేరాది దిక్పాలకులారా! ఓదేవతలారా! పాపాత్ములారా! మీమీ నేరములను దాచిపెట్టుకొని యితరులపైదాడి వెడలితిరా!

చంద్రు—(ప్రవేశించి) (ఇంద్రునిజూడకయే)

సీ॥ అమరేంద్రు సంశుద్ధి యతనిమేనెలుపదా ఋషివధూరతిచిహ్నకిపుడు (లేదో
మఱచెనో పాండుభామా స్నేహమినజుండు నైఋతి నియమమెన్నా (ళ్లనుండి
పొసగగాలేదో యూర్వశిగుత్తపరుణున కనిలుడంజనిగూడి దనిసె (నేమొ
కన్నెత్తియొకసతి గనుగొనడో కుబేరుడెనయడో దారుకావనిని (శివుడు

గీ॥ తమతమచరిత్రలెరుగక తామునొకరి
యనుకొనుటలాయెనా మంచిదంద్రుగాక
నోళ్లుమూయింతు మద్భుజ్ఞానూనచండ
గాండివనినాద మొనర నీకథనముసను॥

ఇంద్రు—ఓరీ!వాచాటా! ఏమిరా ప్రేలుచుంటివి?

చంద్రు—ఓహోహో! త్రిలోకాధి నాధులను జారత్వదోషము ముల్లోకములు లేకుండ సహస్రనయనంబులతో నీకీయను మహేంద్రులను గాబోలు! జారత్వదోషయుక్తుడగు చంద్రునిశవముకాకారము

నంగీకరింతురా! పరిజనమెవ్వరును లేకయొక్కరేయుండి, యేమేమొ వీరములు పలుకుచుంటిరి. మీతోడిదొంగలేరి?

ఇంద్రు— ఏమిరా! గురుద్రోహీ! మేమన్న నీకంత వేళాకోళముగ నున్నది. ఇంతటి ఘనకార్యము చేసితినని యీ గర్వోక్తుల పల్కుచు విజృంభించుచున్నావు.

చంద్రు— ఇందు వేళాకోళ మేమియున్నది. ఉన్నమాట యన్న యులుకెక్కడన్నట్లు నాపై యాగ్రహము వచ్చుచున్నట్లున్నది. అయినను నేను విజృంభించక భయపడవలసిన కారణ మేమి యున్నది? నీవలెను తక్కిన దేవతలవలెను దొంగతనముగా జారత్వము చేయుచుందువా యేమి.

ఇంద్రు— నీవుచెప్పు దేవత లెవరును నీవలె గురుద్రోహము చేయ లేదురా.

చంద్రు— దురాత్మా! నీతి విదూరులగుటకు గురుభార్యయైన నేమి? పరభార్యయయిన నేమి?

ఇంద్రు— మూఢుడా! ఇన్ని నీతులు తెలిసిన వాడవీ దుర్మార్గ మెట్లు చేయ గలిగితివిరా?

చంద్రు— త్రిలోకాధినాథులును, నా సహపాఠులును యగు తమకే తప్పని యప్పుడీ రక్షనాకు మాత్రమేల తప్పను?

ఇంద్రు— నీవలె హద్దుమీరి దుర్మార్గము చేసినవా రింతవర కెవ్వరును లేరురా.

చంద్రు— నీవలె దొంగతనముగా కోడివైపోయి కాపోప పాతులైనవార నాకేమి?

ఇంద్రు— ఓరీ! నిశాచరా! తిరుగుతురా!

చంద్రు— ఓరీ! సహస్రాక్షు! వదరకురా!

ఇంద్రు— నీవద్ద సామదాన భేదోపాయములన్నియు వృథయైనవి.

చంద్రు— నీవంటి రాజనీతిజ్ఞుల నేర్పు! ఇంతచేత కాని రాజనీతిపరుడ వయితివని నిన్ను నీవు నిందించుకొనుము.

ఇంద్రు— ఓరీ! మూర్ఖా! యెంతజెప్పినను నీనోరుకట్టు బడదనుకొనిగొనగను యుద్ధమునకు సిద్ధపడితివా?

సీ॥ పొంచియెంతయుఁదోడ బుట్టినదానిల్లు
కంపవెట్టినమహా ఖలుడవీవ
చలపట్టివెసనిశాచర వృత్తిని సదాళి
తేజంబులడఁచు నిందితుఁడవీవ
కలఁగిఘోషింపఁగా గన్న తండ్రినిఁబట్టి
భంగపెట్టినఘోర పాపివీవ
మెఱసి యాపయిమన్న మిత్రునివిభవంబుఁ
జూడఁజాలని నికృష్టుండవీవ

తే॥ టంచుభువిలోన విరహిణు లాడుకొనఁగ
సిగ్గుదోపకమిన్నంది చెలువుమీఱఁ
దిరుగుచున్నాఁడ విపుడింత తెలివిలేక
తాఘు నీపీచమణచెద ధవళకిరణఁ॥

చంద్రు— ఓరోరి! పాపాత్మ! నాపీచ మణచెదవుగా! ఎవరితప్పులు వా రెరుగజాలరురా! కురివింద తన నలుపును గురించి యెఱుఁగొనునా! ఇటుచూడు.

సీ॥ కోడివై మదనుని కోడెవైకృతి సహల్యాజారతను [illegible] మాని
గురువయినయట్టి [illegible]వైచి విశ్వరూపునిగురుచేసి ద్రుంచిన

యఘుంబు । యంబయాదితికి న్యాయంబెరుంగక గర్భఘాతం బొన
ర్చిన పాతకంబు । యజ్ఞహాయంబన యజ్ఞతము)చ్చిలి సగరుఁ
గీడ్పరిచిన తగనివితము।

గీ॥ మరచితోపరుఁ దెగదుడెమదము కతన
సిగ్గుపడలేవునీ మేను చిన్నెలన్ని
పరుసములుపల్కినను గెల్వఁ దరమెనీకు
విడువుమీనోరిక్రొవ్వోరి వృత్రవైరి॥

ఇందు)— నోటిమాటలతో కార్యమేమిరా?

చంద్రు— అది తెలిసినవాడవయినచో క్రియారూపమున నీశక్తి నీవరకే జూపియుందువు,

ఇంద్రు—నీశక్తియితరులకు దెలియనదికాదు.

చంద్రు—నిజమే! నీశక్తిముందర నాశక్తియెంత? స్వర్గముపై నీగవాలినపుడెల్ల నీకేకృష్ణుడో యడ్డుపడినీయింద్రత్వమును తెరపైబొమ్మవలె నిలువబెట్టెవరు. అసురులదాడికోర్వలేకయమరావతి విడచిపారిపోవుటకు బాగాయలవాటు పడితివి.

ఇంద్రు—నీవిప్పుడా యసురులతో గూడి నీయా యసురకృత్యమును సమర్థింప జూచుచున్నావుగాదూ!

చంద్రు—దురాత్మా! నీవాగుట కంతులేదనుకొనియెదను. నాశక్తిచవిజూచెదవా?

ఇందు)— మంచిది! ఒకరిశక్తి నొకరు చవిజూడవలయుననియే గదా మీయుద్ధమిటికివచ్చినది.

చంద్రు— అట్లయిన చో యుద్ధమునకు సిద్ధమైరమ్ము.

(ఇద్దరు నిష్క్రమించెదరు)-

సుజ్ఞానోదయము

షష్ఠమాంకము.

1 రంగము, ప్రతిష్ఠానగరము.

——:o:——

(చంద్రుని సభామంటపమునందు వృద్ధకంచుకి ప్రవేశము.)

కంచు— నిన్నను జరిగిన యుద్ధనందు మా మహారాజుగారు దేవతలను గీవతలను యొక్క పెట్టున నురుమాడి రెండవనృశింహావతారమువలె, చండమార్తాండుని పగిది యుద్ధరంగమున విచ్చలవిడిగ, విజృంభించినాడు. అప్పుడాయన యాకారమెంత భయంకరముగానున్నది! అప్పుడు బ్రహ్మదేవుడుగారు దయచేసి, తనయంశవలన జన్మించిన చంద్రుని శాంత పరచి, వీపుతట్టుచు, తనకుమారుని ప్రజ్ఞకు సంతసింపదొడగెను. నేటిదిన మాయన యేదో తగువు పరిష్కరించుటకు సభ జేయునట. అయ్యో! మరచితిని. నేను సభామంటపమును సిద్ధపరుపవలెనే? సుధాకర మహారాజుగారు "యింద్రాదిదేవతలకును, బ్రహ్మదేవుడు మొదలగు వారికిని యుచితాసనములను బాగుగ నేర్పరుపపూర్వకాలపు వాడవయిననీవేసరి"యనిగదా చెప్పియుంటిరి! ముదిమివలన జ్ఞాపకశక్తి బొత్తుగా పోయినది. (అనియాసనాదికములనుసరిచేయుచున్నాడు.)

రాజభటుడు— (ప్రవేశించి యుత్సాహుడిగా పరుగు లెత్తుట నభినయించి) సుధాకరమహారాజుగారు సభాస్థానమునకు వచ్చుచున్నారు. ఆసనములన్నియు సిద్ధముచేసితివా?

కంచు— ఆహా! (నిష్క్రిమట)

2 రంగము.

—:o:—

(చంద్రుడు, బ్రహ్మ, బృహస్పతి; ఇంద్రుడు సపరివారముగా ప్రవేశము.)

చంద్రు— దేవదేవోత్తములారా! ఈయీయాసనముల నాసీనులుకండు (అని యాసనములు చూపుచున్నాడు. అందరుకూర్చుండుట.)

బ్రహ్మ— దేవగురూ! దేవేంద్ర! నిన్నమీయుద్ధము నాపుజేయుసరికి మా తాతలు దిగి వచ్చిరిగద! నేడు నేచెప్పువిషయముల బాగుగనాలకించెదరుగాక!

దేవేం— చిత్తము.

బృహ— తమయిష్టమునకు వ్యతిరేకము చేయువారెవరు?

బ్రహ్మ— (బృహస్పతినుద్దేసించి) దేవగురూ! నీవు శాస్త్రజ్ఞానమూర్తివి. శాస్త్రవిజ్ఞానమును నేను నిన్నుగా సృజించితిని. నీధర్మములు, నీకాంతమును వర్ణనాతీతములు. నీకు మేలగుగాక!

బృహ— చిత్తము

బ్రహ్మ— (చంద్రునుద్దేసించి) కుమారా! నీవు "అనుభవజ్ఞానమవుసుమా! అనుభవమే సిద్ధాంతమని నీవుచేసిన పనిమంచిది కావచ్చును గాని, యనుభవమునందు కూడ చిరకాల సంగ్రహానుభవము గణన చేయవలసియున్నది. చిరకాలానుభవసంగ్రహమే శాస్త్రసంగ్రహము. శాస్త్రగ్రాహకుడే శాస్త్రజ్ఞుడు! అట్టిశాస్త్రజ్ఞానమూర్తియగు బృహస్పతి యనుభవశాస్త్రచింతన, నీయనుభవముకన్న నెక్కుడుసుమా! నీయనుభవమునకు కారణమయిన, కారకుడయిన, శాస్త్రములను, శాస్త్రజ్ఞుడగు బృహస్పతిని పాటించక, మనసునకిష్టమైనట్లు సంచరించితివి. నీదిమిక్కిలి యపాయకృత్యము. గావున యిట్టిపనులు చేయుట కీర్తికాముకుల ధర్మవ్యతిరేకము.

చంద్రు— చిత్తము."

బ్రహ్మ—(తారనుద్దేసించి) "అంగనా! నీవు మనస్సుయొక్క యవతారముగా నావలన జేయబడితివి. మనస్సునకు మర్కటచేష్ట లెక్కుడనుజెప్పెడి నుడువులు యథార్థముగా తోచుచున్నవి. అనుభవజ్ఞానమును నీవుపొందుటకు జేసినయీప్రయత్నము మిక్కిలి శ్లాఘనీయము. ఈ ప్రయత్నమునకు ఫలితముగా నీవుజ్ఞానమును బడయగలవు. అది సుజ్ఞానము. ఆసుజ్ఞానము నీకుద్భవించుటయే సుజ్ఞానోదయము "అదియే బుధజనవము" గాని యీయనుభవజ్ఞానము (చంద్రుని) కన్న వేయిమడుంగులధిక యనుభవమువలనయార్జింపబడినజ్ఞానపుంజమే "శాస్త్రము" ఆశాస్త్రజ్ఞానమును పూర్తిగాబొందినవాడును, నీపరమావధియు, పవిత్రమూర్తియు నగుబృహస్పతి పూజనీయుడు, అతనివిడిచి చంద్రుని పొందుట పొరబాటు. నీపొరపాటును సవరించుకొని, నీభర్తం జేరి, సుఖమునానుండుము. సుధాకరుండవ్రత ధరుండగుటచేతను, నాయ

నుగ్రహమునను, భర్తశాంతమునను, నీవుపవిత్రురాలవైతివి. ఆతనివలన గలిగెడు బుధుడనునీకుమారుడు శాశ్వతకీర్తిని బొందునుగాక!

తార—(సంతోషముతో) చిత్తము. (భర్తనుజేరును)

బ్రహ్మ—దేవేంద్రా! నీవెరుగనిధర్మములెవ్వియునులేవు. నీవుబహుసమర్థుండవు. జితేంద్రియత్రిమేనీవు. నీధర్మమును నీవుజేసితివి. చంద్రునకు నీకును వైరకారణముతీరినది. ఆతడుముందురాజసూయమును చేయగలడందున నీ పతనికి సహాయపడునది.

ఇంద్రుడు—చిత్తము.

బ్రహ్మ—సుధాకర! నీవేమికోరెదవు?

చంద్రు—

ద్వి॥ పుడమిసస్యాఢ్యమై । బొదలునుగాత
యెలమిభాషాభామ । కింపులనింపు
తెలుగుకవు లందరు । స్థిరమైనసగల
శరపరంపరలుగా । జేతురుగాక!॥

బ్రహ్మ—తథాస్తు.

(అందరు నిష్క్రమణ.)

సంపూర్ణము.

కీర్తనలు

(1) 39 వ పేజి 2 వ పంక్తి తరువాత

(చంద్రుడు, తార సంవాదన)

శ్యామ—ఏక. (చలామైశుక)

చం— చెలియా । తుచ్ఛసుఖంబులకై । యిలాపైచెడ్డపేరుగనెదో ॥చెలి॥
(అను పల్లవి)

తార— సఖా నా । మనసునందు నీపై మరులుగొని।వినుగోరితి వినుమా ॥సఖా॥ (అను పల్లవి.)

చం— (1) చుట్టపక్కములనైనా జూడుము ।
చూడు మగనినైనక ।
చెడిపోయెదవు । చెడగొట్టెదవు ।
చెడ్డచింత విడుమా॥చె॥

తార— చుట్టపక్కములకై నేచూడను ।
చూడను పతి కులము ।
చెడిపోయినసరె । చెడగొట్టుటయెటు ।
చింత చెడ్డదగునా॥స॥

చం— (2) బంధుజాల మడకొత్తునవొక్కను ।
భర్త జంపజూచు ।
సతితప్పునకై । పతికపయశమా ।
బ్రతిమాలెదవినుమా ॥చె॥

తార— ఇయన్నియునే మున్నెయెరుంగుదు ।
ఏలజెప్పెదవునాకు ।

పరోపకారః । పుణ్యాయనియడి ।
పెద్దల నుడి వినవో॥సఖా॥

చం— (3) ఇహపరంబులకు వెలియగునీపని ।
వెందుకుబూనవలెన్ ।
శ్రీహరివేడుము । గురుమది నెంచుము ।
చిరకీర్తినిగనుమా॥చె॥

తార— కోరివేడితిని బాధనోహరా ।
కోపగించకొనకు ।
గొనబామేనిదె । కానుకనిచ్చెద ।
గొనుమీ వేవేగ॥శ॥

చం— (4) మగనిగాక మరియొకనిగూడుటలు ।
మగువలకిది తగునా ।
ముదుసలియైనను మూర్ఖుడైనను ।
మగడే దైవమిదివినుమా॥చె॥

తార— (జౌనా) మగడనంగమది మక్కువతగిలిన ।
యతడే మగడుసుమా ।
యతనిగూడిమరి । యొక్కనిగూడిన ।
యఘమది యగునుసుమా॥స॥

చం— గురుసతివీవే యిట్లొనర్చినను ।
కువలయమున నింకెవతె ।
మగనితోతగ కాపురముచేయును ।
మనవినుము । వినుము । నా । మనవి॥చె॥

తార— వేయిజెప్పినను నూరుజెప్పినను
వినుదానను నేగాను
(యింత) విరసమేల । నీకై వేడెత్తును ।
మనవి । వినుము । గొనుము॥సఖా॥

(2) 40 వ పేజి 10 వ పంక్తి తరువాత

(చంద్రుడు, తార యొకరితరువాత నొకరుగాని, కలిసిగాని, పాడవచ్చును.

అన్నులమిన్నయీ । యన్ని చిత్రములు । కన్నులార గనుమా।

అనుపల్లవి

సన్నజాజి । సురపొన్నగన్నేరు । క్రొన్ననవిరితేనె । చిన్ని మగుపము
లాను॥అన్నులమిన్న॥

2. జిలిబిలియలరుల । జిమ్మెలతాంతము ।
సొలపుగానామీరెనా । శోకలతాంతము ॥ అన్నుల॥

3. ఘుగఘుగామని । సురపొన్నాలువిచ్చెను ।
మగనీకిచెలికమ్మని । మోవియిచ్చెను ॥ అన్నుల॥

4. మసలాకపికములు । వహానముదీరెను ।
కనుగొనవె । శృంగారవనములు ॥ అన్నుల॥

(3) 48 వ పేజి 18 వ పంక్తి తరువాత

(బృహస్పతి)

షీల్—ఆది,

పాపి! ఛండాల! శాపమునీకిదె ।
రూపుమాయునురా । అ[illegible]

(1) గురుభార్యనెంచని । ధర్మముపాటించని । పాపముతలంచని । నాపై
గౌరవముంచని । ఎంచని ॥పా॥

(2) నీచుండవై నిశాచరుండవై । కళంక కలితుండవై । కీర్తివిదూరు
డవై । కష్టసుఖములబడు ॥పా॥

(3) పర్వదినములలో । పామునోటబడు । పాండువర్ణముతోడ ।
బాధలుపడుమా ॥పా॥

(4) 55 వ పేజి 5 వ పంక్తి తరువాత

(చంద్రుడు)

దానికేనయైన చాన । జగాన । గాన॥

1 తళుకుబంగారుకుండ । తావిసంపంగిదండ ।
కలికిన్ కన్నులనిండ । ఉంయి, ఉంయి, గానక నేనుండ ॥దాని॥

పచ్చికస్తురివీణ । భాగైన నెరజాణ ।
నవమన్మథునిబాణ । ఉంయి, ఉంయి, జ్ఞానానప్రవీణా ॥దాని॥

3 మకరందములవాక । మదనాశాస్త్రపుటీక ।
మన్మథునిడాక । ఉంయి, ఉంయి, అందాములపోక ॥దాని॥

4 మురిపెంబు[illegible]తీవి । మరుదోటయాలమావి ।
సరసూల[illegible]బావి । ఉంయి, ఉంయి, శృంగారములతీవి ॥దాని॥

(5) 55 వ పేజి 10 వ పంక్తి తరువాత

(చంద్రుడు)

తోడి—ఆది.

దాని గూడి యుండువాని । సుఖమనగా మంచిసుఖము ॥దా॥

1 వింతాజాజి పూబంతి । కాంతలకునెల్ల మేల్బంతి । కలువీదంతి ।
ఆపాలంతి ॥దా॥

2 మేటిరతుల సురతాణి । వాటమామించుబోణి । జవాజిభరణి ।
విపులసరణి ॥దా॥

3 సుధలబావిగి[illegible] । రతిచేతిరామచిలుక । మర్వంపుమొలక ।
నవ్వులకునిలక ॥దా॥

4 మంచిముచ్చటలకిమ్ము । మించూబోణియురమ్ము । సుఖకరమ్ము ।
మంచిసొమ్ము ॥దా॥

(6) 58 వ పేజి 1 వ పంక్తి తరువాత

(చంద్రుడు)

జాలమిక నేల । నే!। తాళజాలబాల ।
జిలిబిలి గాడ్పుల । చేతాళజాలనీ ।
ఘననాభిగుహ చెంత । కదియనీవే॥జా॥
మోహాంబురాశిలో । మునిగెదనిపుడనీ
పృథునితంబద్వీప । మీనయనీవె॥ జా॥
యామిని బలుతాప । మానంగలేనునీ ।
యధరసుధాధార । నానసీవే॥జా॥
చిగురాకు కార్చిచ్చు । సెగ[illegible]
నెరుల మబ్బుల[illegible] ।

తప్పొప్పుల పట్టిక

పేజీ.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
3	1	జ్ఞానపయ	జ్ఞానవిషయ
7	4	చెప్పుచు	చెప్పుచుండగా
9	15	నించగక్	నించెదుక్
11	7	బాగా	బ్యాగుగ
14	15	కింకర	యమకింకర
15	3	చేవితయ్యా	చేసితివయ్యా
15	22	బ్రహ్మార్ప	బ్రహ్మార్ప
15	23	ఉలికి	(ఉలికి
21	11	పనాసీను	యానీను
21	18	గుహూజి	గురుపూజ్య
31	1	లేఖ	రేఖ
31	13	ప్పడుయామె	ప్పడామె
32	11	వేచుచున్న	వేచియున్న
41	13	కరభాగ	తరంభాగ
47	20	తలనం	తలపం
48	15	బృహ	బృహ
60	14	గడిపి	గడపి
64	[illegible]	నేిల	నేల?

N. B. ఈప్రకారముముందుసవరించుకొని, తరువాతచదువుకొనుట మంచిది. సాధ్య[illegible]ము. ఇంకనుతప్పున్న యెడల చదువ [illegible]లు క్షమింతురు[illegible]

శిశుసంజీవని.

$\frac{1}{4}$ తులం కుప్పి 1కి రు 1-0-0. వి-పి- రు 1-5-0.

చంటిపిల్లలకు మామూలుగావచ్చు రొంప, దగ్గు, జ్వరము విరేచనములకు, చింతామణివంటిది. కాకవల్లగలిగిన జబ్బులకు చనుబాలతోను, జలుబువలనవచ్చినయెడల తేనెతోను, ద్వంద్వముగాగానికాక, చలవతెలియనిపట్లపుగ్గతోను, మూడుచుక్లు అరగదీసి లోపలకిచ్చినయెడల సమస్తబాలురరోగములను మటుమాయము చేయును. పిల్లలే ముందు గృహారాజ్యములనేలెడి చక్రములతిప్పు మహాపురుషులగుదురు. వారి విషయములో తగిన జాగ్రత పుచ్చుకొనక ఏరసకర్పూరమో యింతపోసి ఏకాలిమిలో మ్రింగించి బాధపడుచుందురు- దగ్గుచేత గుండెలలో గురగురగలిగి రాత్రి నిద్రపట్టకయుండునపుడు నొకవెరాతాదుయిచ్చేయెడల తక్షణం గురకమాని నిద్రపోయెదరు- అమ్మవారిమొక్కలు దిగదుడుపులవల్ల లాభముకలదని తగిన మందులువేయక, నిర్లక్ష్యము చేయక, కోడిపిల్లలబలులని జీవహింస చేయక, ఈమందునువాడి సుఖమునుబొందుడు- పిల్లలుమ్రింగుటకు వీలుగానుండి వెగటు కారములేక యుండును. చేతినాడి తెలియకపోవుట, నాడిచూడబోతే క్రొత్తవైద్యునిముఖముచూచి బిడ్డ ఏడ్చుట, మొదలగునవి అక్కరలేదు గదా! తలిదండ్రులారా; మీబిడ్డలను బలహీనులుగాను సర్వకాలములయందు రోగులనుగాను చేయక 4 రోజులకొకసారి యీ మందునువాడి పిల్లలను పులిపిల్లలవలె నారోగ్యవంతులుగ జేయుడు.

ఫాలామృతం

1కి రు 0-8-0 లు. వి. పి. గా రు 0—13—0.

ఇది కొంచెము మర్దన చేసినయెడల తలనొప్పి, గవద నొప్పి, యినుకు జెణుకు నొప్పులు, చితుకదెబ్బలు, గాయములు, కత్తిపోటుల రక్తము నాపుటకు, చీముపట్టకుండుటకు, పనికివచ్చును. ఎమిడికలు పడును. దీని ముందర అంజనములు బాములు దిగదుడుపునకయిన పనికిరావు. అమృత తుల్యము. అసలయిన ఘాటుగలమందు. పెద్దడబ్బిలో నుండును.

నౌరోజి & కంపెనీ,

మచిలీపట్టణము.

వ్యవహార చంద్రిక

8 అధ్యాయములు, 60 ప్రకరణములు, సుమారు 300 పేజీలు.

ఈ క్రింది విషయములను గురించి విపులముగ వ్రాయబడినది.

(1) ప్రోనోట్లు వ్యవహారములు
(2) టెలిగ్రాఫిక్ వ్యవహారములు.
(3) రైల్వే వ్యవహారములు.
(4) కరెన్సీనోట్లు, బ్యాంకినోట్లు.
(5) అన్నివిధములైన జంత్రీలు.
(6) కాలనిర్ణయపట్టికలు, పంచాంగములు.
(7) జాబితాలు.
(8) వివిధవిషయములు.

ఈ గ్రంథము సర్వత్ర యుపయోగపడును.

(1) ప్లీడర్లు, వకీళ్లు.
(2) షాపుకార్లు, వర్తకులు.
(3) బ్యాంకర్లు, యీనాందార్లు.
(4) [illegible]ములు.
(5) మునసబులు.
(6) గుమాస్తాలు, వ్యవహర్తలు.
(7) ప్లీడరుఏజెంట్లు, రిజిస్ట్రారుఏజెంట్లు
(8) స్కూలుమాస్టర్లు, విద్యార్థులు.

వేయేల! ప్రతివారికిని ఈ గ్రంథము జేబులో (1) పంచాంగమువలె, (2) జ్యోతిష గ్రంథమువలె, (3) న్యాయశాస్త్రజ్ఞుని వలె, (4) గురువువలె, (5) గణితశాస్త్రమువలె, (6) వ్యవహార నిఘంటువువలె, (7) ఆస్తుల సమాచారముగల గ్రంథమువలె, (8) వ్యవహారసంబంధమయిన యావత్తువిషయముల తెలియపరచుటకును. యుపకరించును. ఆంధ్రభాషయందిట్టి గ్రంథ మిదివరకు వెలువడలేదు.

☞ ఇది దగ్గరనుండుటవలన, లంచములక్రిందను, తెలియకను, మోసపోయి ఖర్చుపరచునట్టి ఎన్నెన్నో రూపాయలు వృథాగా ఖర్చుగాక మిగులును.

పుస్తకము 1కి రు 1-4-0 లు మాత్రమే.

ఒకసారి, (యీగ్రంథము లేనందున) నష్టపడు సొమ్మంతకూడ లేదు!

వి. పి. గా రు 1-8-0 లు మాత్రము.

N. B.— 1910 డిశంబరు 31 తేదిలోపల దరఖాస్తులను బంపి ఆర్డర్లు రిజిస్టరు చేసుకొనువారికి పోస్టు ఖర్చులసహితం రు 1-4-0 లకు యివ్వబడును. చక్కని కాగితము. చక్కని అచ్చు. త్వరలో మీపేరు రిజిస్టరు చేయించుకొనుడు.

కమలకుటీరము, మచిలీపట్నం.

END OF
TITLE